01ATP13F_01ATP13F.qxd 13-02-2024 PM 11:30 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 14 ఫిబ్రవరి 2024 పేజీలు : 04

# ప్రజలే మా రక్షణ.. కార్యకర్తలే కొండంత బలం

- ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది
- కలిసి కట్టుగా ప్రభుత్వంతో పోరాడుదాం
- పార్టీ జెండాను రెపరెపలాడిద్దాం
- నిజం గెలవాలి యాత్రలో నారా భువనేశ్వరి





మృతి చెందిన టిడిపి కార్యకర్త చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నారా భువనేశ్వరి, చెక్కును అందజేస్తున్న దృశ్యం

**కదిరి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో ప్రజలు, టిడిపి శ్రేణులు మాపై చూపిన ఆదరాభిమానాలు మరువలేనివని ప్రజలే మాకు రక్షణ, కార్యకర్తలు మాకు కొండంత భరోసా అని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ నారా భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి యాత్ర మంగళవారం కదిరి నియోజకవర్గంలో కొనసాగింది. రూరల్ మండల పరిధిలోని అల్లిపురి తాండా వద్ద నారా భువనేశ్వరికి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలోకి యాత్ర చేరుకుంది. కోనేరు సర్కిల్ వద్ద టిడిపి శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వాగతం పలికారు. కోనేరు సర్కిల్, రాయలసీమ, టవర్‌క్లాక్, ఎన్టీఆర్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ మీదుగా 8వ వార్డులో మృతి చెందిన కార్యకర్త ఇంటికి చేరుకున్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక టిడిపి కార్యకర్త ప్రకాష్ గుండెపోటుతో మృతి చెందారు. ప్రకాస్ చిత్రపటానికి భువనేశ్వరి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓ దార్చారు. అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించి ప్రకాష్ కుటుంబ సభ్యులకు రూ.3 లక్షల చెక్కును ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం కార్యకర్తలను ఉ ద్దేశించి భువనేశ్వరి మాట్లాడుతూ.. చంద్రబాబుపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడిందని అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేశారని, ఆవేదన వ్యక్తం చేశారు. 53 రోజులపాటు టిడిపి కార్యకర్తను ప్రజలు మాపై చూపిపన ఆదరాభిమానాలు గుర్తిండి పోతాయన్నారు. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. కలిసికట్టుగా ప్రభుత్వంపై పో రాడాలని పార్టీ జెండా కింద పడకుండా రెపరెపలాడించాలని సూచించారు. అనంతరం బాలికల హాస్టల్‌కు చేరుకుని విద్యారు ్థలతో మాట్లాడారు. విద్యార్థులు భువనేశ్వరితో సెల్ఫీ దిగడానికి పోటీ పడ్డారు. చదువులో భాగా రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలిపారు. అక్కడి నుంచి భువనేశ్వరి నిజం గెలవాలి యాత్రముందుకు సాగింది. ఆర్ఎస్ రోడ్డులో మహిళలు, టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావడంతో భువనేశ్వరి కారు దిగి అభివాదం చేశారు. మహిళలు టిడిపి శ్రేణులు కరచాలనం చేయడానికి పోటీ పడ్డారు. అక్కడ అందరిని భువనేశ్వరి అందరినీ పలకరించి వెళ్లారు. నల్లచెరువు మండలం మీదుగా తనకల్లు మండలంలో చంద్రబాబు అక్రమ అరెస్టు జీర్ణించుకోలేక మృతి చెందిన టిడిపి కార్యకర్తల కుటుంబ సభ్యులను పరామర్శించి గాండ్ల పెంటమీదుగా కదిరి రూరల్ మండల పరిధిలోని ముష్టిపల్లిలో టిడిపి కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన అనంతరం తలుపుల మండలంకు చేరుకున్నారు. మృతి చెందిన టిడిపి కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. తలుపుల మండలం నుంచి కదిరి రూరల్ మండల పరిధిలోని హరీస్ పాఠశాలకు చేరుకుని రాత్రి బసచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్, మాజీ మంత్రి పరిటాల సునీత, టిడిపి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారధి, శింగనమల ఇన్‌చార్జ బండారు శ్రావణి, ఎమ్మెల్సీ అనురాధ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గం స్థానానికి టిడిపి అభ్యర్థిగా సురేంద్రబాబు పేరు ఖరారు..?

- సర్వేల్లో సురేంద్రబాబుకు మొగ్గు - నేడు ఇంటి నిర్మాణానికి భూమి పూజ

**అనంతపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త బ్యూరో**

జిల్లాలో ఇప్పటికే వైసీపీ పలు స్థానాలకు అభ్యర్థులు ఖరారు చేసిన నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షమైన తెలుగు దేశం పార్టీ కూడా బలమైన అభ్యర్థులను ఎంపిక చేసేందుకు కసరత్తు చేస్తోంది. టిడిపి-జనసేన మధ్య పొత్తులో భాగంగా అభ్యర్థుల ఎంపిక కొలిక్కి వచ్చిందని, అయితే తాజాగా బిజెపి కూడా పొత్తులో కలవడంతో టిడిపి తరపున అధికారికంగా ప్రకటించడం జాప్యం జరుగుతోందని టిడిపి వర్గాల సమాచారం. ఈ పరిస్థితుల్లో ఆయా స్థానాలకు ఎంపిక చేసిన అభ్యర్థులకు పార్టీ అధిష్టానం గురించి ముఖ్యులు మీరు ఇక నియోజక వర్గంలో పనులు చేసుకోవచ్చని సంకేతాలు ఇస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగా అనంతపురం జిల్లాలో కళ్యాణదుర్గం శాసనసభ స్థానానికి ప్రముఖ వ్యాపార వేత్త అలిమినేని సురేంద్రబాబు పేరును టిడిపి అధిష్టాన వర్గం ఖరారు చేసినట్లు, ఆ మేరకు సురేంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తాజా సమాచారం. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో అభ్యర్థుల ఎంపికకు పది టీముల ద్వారా వేరువేరుగా సర్వే చేయించగా అందులో ఏడు టీముల సర్వేల్లో సురేంద్రబాబు బలమైన అభ్యర్థి అని, మొదటి స్థానంలో ఆయనే ఉన్నట్లు తెలియవచ్చింది. కళ్యాణదుర్గం మిగతా 4లో..



# విధులపై ప్రత్యేక దృష్టి సారించాలి

- ఎన్నికల కమిషన్ నిబంధనలు తప్పక పాటించాలి : జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి





మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, హాజరైన అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికలను సజావుగా నిర్వహించడం కోసం నోడల్ అధికారులు, ఏఎల్ఎంటిలు వారికి కేటాయించిన విధులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా నోడల్ అధికారులు, ఏఎల్ఎంటిలకు శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ శిక్షణలో నగర పాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్‌నిదియాదేవి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో నోడల్ అధికారుల పాత్ర ఎంతో ముఖ్యమైందన్నారు. ఎన్నికల కమీషన్ ఇచ్చిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. అధికారులు ఎన్నికల్లో నిత్యం జాగ్రత్తగా అప్రమత్తంగా వుండాలన్నారు. ఏఎల్ఎంటిలు పిఒ బుక్ ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ చదవాలని, ప్రతి అంశాన్ని పూర్తిస్థాయిలో ఆకళింపు చేసుకోవాలన్నారు. పిఒ బుక్ చదవం వల్ల శిక్షన ఇచ్చే అవకాశం వుంటుందని, ఎన్నికల్లో శిక్షణ అనేది అత్యంత కీలకమన్నారు. అధికారులు ఎలాంటి రాజీలేకుండా పనిచేయాలని, మల్టిపుల్ రౌండ్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎన్నికలపై శిక్షణ కార్యక్రమాలు వెన్నెముక లాంటివని, ఎన్నికలను జాగ్రత్తగా నిర్వహించేందుకు అధికారులు అంతా ఒక టీంగా పనిచేయాలన్నారు. మ్యాన్ పవర్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన మొత్తం సిబ్బందిని గుర్తించాలన్నారు. అధికారుల లభ్యత, వారి వివరాలు తీసుకోవడం, డేటాను విశ్లేషించడం సకాలంలో వారిని నియమించడం చేయాలన్నారు. ఈవిఎంలను సరైన రీతిలో భద్రపరచాలని, ఈవిఎంల రాండమైజేషన్, ఫంక్షనింగ్ ఎంతో ముఖ్యమన్నారు. ట్రాన్స్ పోర్టు మేనేజ్‌మెంట్‌కి సంబంధించి ఎన్నికల్లో ఉపయోగించాల్సిన అన్ని రకాల రవాణా అవసరాలకు అనుగుణంగా వాహనాలను గుర్తించాలన్నారు. బస్సులు, మినీ వాహనాలు అవసరమవుతాయని అనేది ముందుగానే సరిచూసుకోవాలని సంబంధిత ఆర్ఒలతో మాట్లాడి పూర్తి వివరాలు సిద్ధం చేయాలన్నారు. అనంతపురం జెఎన్‌టియులో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రంలో వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు ముందుగానే చేపట్టాలని, ఈ విషయంపై సంబంధిత ఆర్ఒ, డిఎస్‌పిలతో రిసెప్షన్ కేంద్రాన్ని తనిఖీ చేయాలని ఆర్అండ్‌బి ఎస్ఇని ఆదేశించారు. ఏ రోజు ఎవరికి శిక్షణ ఇవ్వాలి అనేది ముందుగానే షెడ్యూల్ చేయాలని ఆదేశించారు. ఎన్నికల కమీషన్ తేదీలకు అనుగుణంగా శిక్షణా కార్యక్రమాలు ఇవ్వాలన్నారు. మెటీరియల్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి జిల్లా స్థాయిలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని రకాల మెటీరియల్‌ను ఏది మిస్ కాకుండా సేకరించాలని, సంబంధిత అధికారులకు మెటీరియల్ పంపిణీకి తగిన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలును పకడ్బంధీగా చేయాలన్నారు. ఎన్నికల వేళ హెల్ప్‌లైన్, కాల్ సెంటర్ ఏర్పాటు చేసుకుని ఫిర్యాదులు ఏవి వస్తున్నాయి వాటిని ఎవరికి పంపించాలి ఫిర్యాదులకు ఎలాంటి రిపోర్టు అందించాలి అనేది చూసుకుని ఎన్నికల కమీషన్‌కు వివరాలు పంపించాలన్నారు. బ్యాలెట్ పేపర్ ముద్రణకు సంబంధించి ప్రింటర్స్ గుర్తించడం చేయాలన్నారు. అధికారులు వారికి ఇచ్చిన విధులు ఏంటి అనేదానిపై శ్రద్ధ పెట్టాలని ఎన్నికల్లో సమయం అనేది చాలా ముఖ్యమని అలాంటి చోట విధులు కేటాయించడం అంటే అత్యంత కీలకంగా భావించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డిప్యూటి కలెక్టర్ నీలమయ్య, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, డిపిఒ ప్రభాకర్‌రావు, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్‌రావు, డిటిసి వీర్రాజు, ఎల్‌డిఎం సత్యరాజ్, మార్కెటింగ్ ఎడి చౌదరి, ఆర్అండ్‌బి ఎస్ఇ ఓబుల్‌రెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, డిఐఒ రవిశంకర్, కలెక్టరేట్ కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ రవీంద్ర, ఎన్నికల సెల్ డిటి రాజా, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, నోడల్ అధికారులు, ఏఎల్ఎంటిలు, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి పార్టీ ఖాళీ అవుతుంది

- చెన్నేకొత్తపల్లి మండలంలో వైసిపి నుంచి 30 కుటుంబాలు టిడిపిలో చేరిక - మీ పార్టీ నేతల్ని కాపాడుకో ప్రకాష్‌రెడ్డి
- తర్వాత మా పై విమర్శల సంగతి చూడు..- ఎమ్మెల్యే ప్రకాస్‌రెడ్డికి మాజీ మంత్రి పరిటాల సునీత కౌంటర్



పార్టీలో చేరుతున్న వారితో మాజీ మంత్రి పరిటాల సునీత

**చెన్నేకొత్తపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

రానున్న ఎన్నికల సమయానికి రాప్తాడు నియోజకవర్గంలో వైఎస్ఆర్‌సిపి ఖాళీ అవుతుందని, ఇప్పటికే వైసీపీ నుంచి టిడిపిలోకి భారీ వలసలు కొనసాగాయని, ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాపై విమర్శలు మాని, ముందుగా పార్టీ నుంచి వెళ్లిపోతున్న నాయకుల్ని కాపాడుకోవాలని మాజీ మంత్రి పరిటాల సునీత సూచించారు. మంగళవారం, అనంతపురంలోని పరిటాల సునీత క్యాంప్ కార్యాలయంలో చెన్నేకొత్తపల్లి మండలంలో 30 కుటుంబాలు, పరిటాల సునీత ఆధ్వర్యంలో వైకాపా నుంచి తేదేపాలో చేరాయి. వారికి పరిటాల సునీత కండువాలను వేసి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో చెన్నేకొత్తపల్లి మండలం వెల్దుర్తి, నాగసముద్రం గ్రామాలకు చెందిన వారు పార్టీలో చేరారు. వెల్దుర్తి గ్రామానికి చెందిన మాజీ సర్పంచు వీరజిన్నప్ప, వార్డు మెంబర్ చంద్రశేఖర్, నారాయణస్వామి, మారుతి, శ్యామల, కార్తిక్, హరిష్‌బాబు, ఓంప్రసాద్, సల్లప్ప, కందుకూరి ఆదెప్ప, అరవింద్, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, కళవాతి, శివకుమార్, సుద్దల ఓబిలేసు, చంద్రశేఖర్, చాకలి నారాయణ, నాగసముద్రం గ్రామానికి చెందిన నేసే గట్టు వెంకటేశ్వర్లు, నాయీబ్రాహ్మణ విశ్వనాథ్, కత్తి ప్రభాకర్ తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. వైసీపీ విధానాలు, ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి తీరుతో విసిగిపోయి తాము టిడిపిలో చేరినట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. కొత్తగా పార్టీలోకి వచ్చామన్న భావన వద్దని, అందరితో కలసి టిడిపి విజయానికి కృషి చేయాలన్నారు. పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో ఓట్లు వేస్తే ఎమ్మెల్యే అయిన ప్రకాష్‌రెడ్డి పరిటాల కుటుంబాన్ని విమర్శించే పనిలో ఉన్నారన్నారు. ఎంత సేపు మాపై విమర్శలు చేసి పొద్దు గడిపే పని తప్ప.. నియోజకవర్గానికి ఏమైనా చేశావా అని నిలదీశారు. నీతోఆపటు నీ సోదరుల వైఖరితో మీ పార్టీ నాయకులు ఒక్కరు కూడా వైసీపీలో ఉండరని సునీత అన్నారు.

# 18వ తేదిన రాప్తాడులో జరిగే సిద్ధం సభలో ఎన్నికల మేనిఫెస్టో విడుదల

- రాప్తాడు సభ ద్వారా పార్టీ కార్యకర్తలకు దిశా దశను నిర్దేశించనున్న సీఎం జగన్
- తెలంగాణ సభలో జరిగిన చర్చ చూస్తే వైఎస్.జగన్ రాష్ట్రానికి ఏం చేశాడో అన్నది తెలుస్తుంది
- రాప్తాడు వద్ద సభ ఏర్పాట్లు పరిశీలన - మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడి



విలేకర్లతో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి





ఎమ్మెల్యేలతో కలిసి సిద్ధం సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యాలు

**అనంతపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లా రాప్తాడులో ఈనెల 18వ తేది రాయలసీమ జిల్లాల పార్టీ క్యాడర్‌తో సిద్ధం సభను భారీ ఎత్తున నిర్వహిస్తున్నామని, ఈ సభలో రాబోయే ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులకు అనుసరించాల్సిన వ్యూహంపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దిశా నిర్దేశం చేయనున్నాడని రాష్ట్ర విద్యుత్ అటవీ భూ గర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడించారు. ఈ సభలో ఎన్నికల మేనిఫెస్టోను కూడా సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రకటించి ప్రజలకు ఏం చేయబోతున్నారు అన్నది ప్రకటిస్తారని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో టిడిపి పతనం మొదలైందని, తెలంగాణలో ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ సమావేశాలు చర్చ చూస్తే రాష్ట్రం కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఏం పాటుపడ్డాడు అన్నది మిగతా 4లో..

# శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలు ప్రారంభం

- వివిధ రాష్ట్రాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు



ఉత్సవాల్లో పాల్గొన్న ట్రస్టు సభ్యులు





సంత్‌సేవాలాల్ మహారాజ్ విగ్రహం, పూజలు, వ్రతాలు ప్రారంభమైన దృశ్యం

**గుత్తి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

గుత్తి మండలం చెర్లోపల్లి గ్రామ సమీపంలోని సేవాఘడ్‌లో బంజారాల ఆరాధ్యదైవమైన శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ట్రస్ట్ ముఖ్యుల ఆధ్వర్య ంలో ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. కొన్ని వందల సంవత్సరాల క్రితం గుత్తి మండలం చెర్లోపల్లి గ్రామ సమీపంలో బీమ్లానాయక్ బర్మానిబాయ్ అనే దంపతులు పశువులు మేపుకుంటూ జీవనం సాగించేవారు. అయితే వారికి వివాహమై 12 సంవత్సరాలు కావస్తున్నా పిల్లలు జన్మించకపోవడంతో అమ్మవారి కృపతో 12 సంవత్సరాల తరువాత మొదటి సంతానంగా శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ జన్మించారు. అనంతరం శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ భారతదేశంలో అనేక రాష్ట్రాల్లోని దేవాలయాలు తిరుగుతూ బంజారాలకు దేవుని గురించి బోధిస్తూ మరణించారు. అయితే శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ జన్మస్థలం సేవాఘడ్ కావడంతో శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్‌కు అక్కడ ఆలయాన్ని నిర్మించారు. ఈ సంత్‌సేవాలాల్ మహారాజ్‌ను బంజారాలు తమ కులదైవంగా కొలుస్తూ పూజలు చేస్తుంటారు. దీంతో బంజారాల ఆరాధ్యదైవం శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ ఆలయం ఓ ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరుగాంచింది. దేశవ్యాప్తంగా బంజారాల ఆరాధ్య దైవంగా కొలిచే శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ ఆలయం దేశంలో ఈ ఒక్క ప్రాంతంలోనే వుండడంతో బంజారాలు తమ కుల దైవంగా భావిస్తూ ఓ కాశీగా గుర్తిస్తారు. ఆనాటి నుండి నేటి వరకు ఆయన జయంతి ఉత్సవాలను ఫిబ్రవరి 13, 14, 15 తేదీల్లో ఘనంగా నిర్వహిస్తారు. ఈ ఉత ్సవాల్లో భాగంగా 13న మంగళవారం జగదాంబ ఆలయంలో జరిగిన ప్రత్యేక హోమాలు, వ్రతాలు, పూజల్లో ట్రస్ట్ ముఖ్యులతో పాటు పలు రా ష్ట్రాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు. 14న సాంస్కృతిక కార్య క్రమాలు చేపడతారు. 15న 108 మంది కన్నెలచే కలశ ఊరేగింపు చేసి అనంతరం కలశంలో ఉంచిన నీటిని జగదాంబ అమ్మవారికి అభిషేకం నిర్వహిస్తారు. అలాగే అనేక మంది భక్తులు సంత్‌సేవాలాల్ మహారాజ్ మాలను ధరించి 41 రోజులు దీక్ష చేపట్టి 14వతేదీన ఇరుముడులు సమర్పించి అనంతరం 15న మహాభోగ్ అనే కార్యక్రమాన్ని నిర్వహించడంతో ఈ ఉత్సవాలు ముగుస్తాయి. ఈ ఉత్సవాలకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు పక్కనున్న కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ నుండి సంత్‌సేవాలాల్ భక్తుల లక్షల సంఖ్యలో తరలివచ్చి ఆలయాన్ని సందర్శించి దేవుని ఆశీస్సులు పొందుతారు. స్థానిక ఆలయ ట్రస్ట్ చైర్మన్ జగన్నాథరావు, వైస్‌చైర్మన్ కేశవనాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్‌నాయక్, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ అశ్వత్‌నాయక్, తదితర ట్రస్ట్ ముఖ్యులు, అధికారులు కలిసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతి ఏర్పాట్లు చేపట్టారు. సుదూర ప్రాంతాల నుండి వస్తున్న భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# అంతా మా ఇష్టం

- జడ్పిలో ఇష్టా రాజ్యంగా డిప్యూటేషన్లు
- జడ్పి చైర్మన్‌కు కనీస సమాచారం కూడా కరువే




**అనంతపురం సిటి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

జిల్లా పరిషత్‌లో ఇష్టా రాజ్యంగా అధికారులు డిప్యూటేషన్ బదిలీలు చేస్తుండటం విమర్శలకు దారి తీస్తోంది. అంతా మా ఇష్టం అన్న చందంగా ఉన్నతాధికారులు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా పరిషత్‌లో నలుగురు ఉద్యోగులను డిప్యూటేషన్‌పై బదిలీ చేస్తూ జడ్పి సిఈఓ ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. సంబంధిత బదిల్లో ధర్మవరం మండల పరిషత్‌లో పని చేస్తున్న జోషి ప్రణీత్‌ను అనంతపురం జిల్లా పరిషత్‌కు, బెలుగుప్ప డిఎల్‌డిఓ కార్యాలయంలో డిప్యూటేషన్‌పై పని చేస్తున్న ఇమ్రాన్‌ను జిల్లా పరిషత్‌కు, ఆత్మకూరు మండల పరిషత్‌లో పని చేస్తున్న ఓం కార్‌ను జిల్లా పరిషత్‌కు, జిల్లా పరిషత్‌లో డిప్యూటేషన్‌పై పని చేస్తున్న షేక్ రఫీని అనంతపురం డిఎల్‌డిఓకు డిప్యూటేషన్‌పై బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఇప్పటికే డిప్యూటేషన్‌పై ఉన్న సిబ్బందిని వాస్తవానికి డిప్యూటేషన్‌ను రద్దు చేసి బదిలీ చేసిన తర్వాత మరోమారు డిప్యూటేషన్ వేయాల్సి ఉంటుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. అందుకు భిన్నంగా నిబంధనలకు విరుద్ధంగా డిప్యూటేషన్‌పై ఉన్న ఉద్యోగులకే మళ్లీ డిప్యూటేషన్ వేయడం అధికారుల అనాలోచిత నిర్ణయాలకు నిదర్శనంగా నిలుస్తున్నాయన్న విమర్శలు వ్యక్తం అవుతూన్నాయి. అంతేకాకుండా బదిలీలు, డిప్యూటేషన్లు, ఎస్టాబ్లిష్ మెంట్ సెక్షన్ నుంచి నోట్‌ఫైల్ వెళ్లాల్సి ఉండగా అందుకు భిన్నంగా నేరుగా ఉన్నతాధికారులే నోట్ ఫైల్ తయారు చేసి ఉత్తర్వులు ఇవ్వడం ఆంతర్యం ఏముందన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. వీటన్నింటితోపాటు జిల్లా పరిషత్‌లో బదిలీలు, డిప్యూటేషన్లు ఏ ప్రక్రియ చేపట్టినా జడ్పి చైర్మన్‌కు నోట్ ఫైల్ పంపించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అందుకు భిన్నంగా జడ్పి చైర్మన్‌కు ఎలాంటి నోట్ ఫైల్ కనీస సమాచారం కూడా ఇవ్వకుండానే డిప్యూటేషన్ల ప్రక్రియ చేపట్టడం చర్చనీయాంశంగా మారింది. కేవలం అధికారుల పాలన కొనసాగుతోందని, ప్రజా ప్రతినిధులకు కనీస గౌరవం ఇవ్వడం లేదన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనా జిల్లా పరిషత్‌లో అడ్డగోలు డిప్యూటేషన్లపై కార్యాలయ అధికారుల్లో చర్చనీయాంశంగా మారింది.

02ATP13_02ATP13.qxd 13-02-2024 PM 11:18 Page 1



## వేడుకల్లో హోమాలు..జలాభిషేకం



జలాభిషేకం పూజల్లో భక్తులు

**హిందూపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

ఏకశిలా హనుమాన్ విగ్రహప్రాణప్రతిష్ఠ వేడుకల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం ప్రత్యేక హోమాలు, జలాభిషేకాలు నిర్వహించారు. మేలాపురం శ్రీఆంజనేయస్వామి దేవాలయం మాన్యం ప్రాంగణంలో 27 అడుగుల ఏకశిలా హనుమాన్ విగ్రహం ఏర్పాటు చేసిన సందర్భంగా శ్రీమహాగణపతి, శ్రీఆంజనేయస్వామి విగ్రహాలకు ప్రజలు స్వయంగా జలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## జెఈఈ ఫలితాల్లో "గగన్"



శ్యామ్‌రెడ్డిని అభినందిస్తున్న దృశ్యం

**హిందూపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

పేరుకు తగ్గట్టుగానే విద్యార్థి గగన్ శ్యామ్‌రెడ్డి ఆకాశమే హద్దుగా జెఈఈ ఫలితాల్లో 99.587 శాతం సాధించి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. స్థానిక సువర్ణ భారతి కళాశాల యజమాని నీలకంఠారెడ్డి కుమారుడైన గగన్ శ్యామ్‌రెడ్డి ఈ ఘనత సాధించారు. మంగళవారం ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో గగన్‌శ్యామ్‌రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరికి స్వాగతం పలికిన గుండుమల

**అమరాపురం,పిబ్రవరి 13,ప్రభాతవార్త**



నారా భువనేశ్వరికి స్వాగతం పలికిన దృశ్యం

శ్రీ సత్యసాయి జిల్లాకు నిజం గేల వాలి భరోసా యాత్ర కు మొట్టమెదటి సారిగా విచ్చేసిన మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి ఎన్టీఆర్ ట్రస్టు చైర్మన్ నారా భూవనేశ్వర మ్మకు పుట్టపర్తి ఎయిర్ పోర్టు నందు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి అమెకు స్వాగతం పలి కారు. నిజం గెలవాలి భరోసా యాత్ర యందు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అత్యాదిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు.జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్ పట్టణ అధ్యక్షులు మనోహర్,మండల కన్వీనర్ లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆలదపల్లిలో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం



ఆలదపల్లిలో జగనన్న ఆరోగ్యసురక్ష పథకం దృశ్యం

**అమరాపురం,పిబ్రవరి 13,ప్రభాతవార్త**

మండల పరిధిలో ఆలదపల్లి గ్రామం నందు జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రత్యేక క్యాంప్‌ను మంగళవారం ఎంపిడిఓ మునిస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గిరిజమ్మ ఈరన్న,ఎంపిటిసి కెంచప్ప,గ్రామ కార్యదర్శి గోపి తదితరులు పాల్గొన్నారు.నిరుపేదల సంక్షేమం కోసం మరియు ఆరోగ్య పరంగా నిరుపేదలకు సే చేయాలనే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అదేవిధంగా వైద్యాధికారులు విచ్చేసిన ప్రజలకు వైద్య పరిక్షలు నిర్వహించి ప్రభుత్వం అందించిన కిట్లను పంపిణి చేశారు.ప్రజట ముందుకే ఆరోగ్య సేవలనే నినాధంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు డాక్టర్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు మరియు సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు

## వైభవంగా శ్రీ చోళమాంబదేవి హారతి ఉత్సవాలు

**అమరాపురం,పిబ్రవరి 13,ప్రభాతవార్త**



హారతి ఉత్సవాల దృశ్యం

మండల కేంద్రంలోని శ్రీ చోళమాంబదేవి పేద్ద జాతర మహోత్సవంలో భాగంగా నాలుగవ రోజు మంగళవారం అమ్మవారి హారతి ఉత్సవ కార్యక్రమాన్ని భక్తి శ్రద్దలతో నిర్వహించారు.అదేవిధంగా పూర్వికుల అచారం ప్రకారం అమ్మ వారికి విశేష పూజా కార్యక్రమాన్ని భక్తి శ్రద్దలతో నిర్వహించారు. అమరాపురంలోని దిమ్మెగుడి వద్ద అమ్మవారికి విశేష పూజలు నిర్వహిం చారు. మహిళలు జోతులను తీసుకు వచ్చి అమ్మ వారికి హారతి ఉత్సవాలను నిర్వహించారు.విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మరియు ఐదు గ్రామాల భక్తులతో ఏర్పటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం నందు వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు భక్తి శ్రద్దలతో విశేష పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు శివకుమార్ గౌడ్,శనుబోగరు వెంకట రంగప్ప మరియు సుహస్, యజమానులు టిచర్ ఎంజారప్ప,వీరక్యాతప్ప, రామలింగప్ప,ములేమ నాగేంద్రప్ప, గోంచికారు సిద్దేశ్వర తదితరులతో పాటు కైవాడస్తులు మరియు వివిధ గ్రామలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలును కలిసిన బద్రి



బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలిని కలిసిన దృశ్యం

**లేపాక్షి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరిని హిందూపురం అసెంబ్లీ విశ్వకర్మ కో ఆర్డినేటర్ బద్రి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు. అదేవిధంగా విశ్వకర్మ యోజన దరఖాస్తులపై చర్చించారు. అనంతరం లబ్దిదారుల అభియాన్ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ కో కన్వీనర్‌గా బద్రి విజయవాడలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలకు వైఎస్ఆర్ ఆసరా

**-6619 మంది మహిళలకు లబ్ది -నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపిక**



పొదుపు సంఘాల మహిళలకు ఆసరా చెక్కును అందచేస్తున్న దృశ్యం

**లేపాక్షి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆసరాగా నిలిచారని హిందూపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక పేర్కొన్నారు. మండల కేంద్రమైన లేపాక్షిలో వెలుగు కార్యాలయం ఆవరణలో మహిళా సంఘాల సభ్యులకు నాల్గవ విడత ఆసరా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దీపిక మాట్లాడుతూ లేపాక్షి మండల పరిధిలో పొదుపు సంఘాల మహిళలకు వైఎస్ఆర్ ఆసరా పథకం కింద 6619 మంది లబ్దిదారులకు 4,11,29,354 రూపాయలు వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. 2019 ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు నాలుగు విడతల్లో వైఎస్ఆర్ ఆసరా నిధులను మహిళా సంఘాల సభ్యుల ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో తనను గెలిపించాలని దీపిక మహిళను కోరారు. అదేవిధంగా హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా 6619 మంది మహిళలకు మెగా చెక్కును అందచేశారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సర్పంచు ఆదినారాయణ, వైస్ఎంపిపి లీలావతి, అగ్రిబోర్డు అడ్వైజరీ బోర్డు చైర్మన్ ప్రభాకర్‌గౌడ్, సర్పంచులు మంజునాథ్, ఎంపిటిసి జెకె ప్రభాకర్, నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, చలపతి, అశ్వత్థప్ప, లేపాక్షి నారాయణస్వామి, మాధవరెడ్డి, నిషార్, ఇర్ఫాన్, నరస, గలిబిపల్లి మంజు, కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, ఈడిగ శ్రీనివాసులు, మైదుగోళం రామాంజి, చోళసముద్రం వైస్‌సర్పంచు చంద్ర, సోమశేఖర్‌రెడ్డి, నాయనపల్లి తిప్పన్న, తదితర వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## డిపిఓ సమీక్ష సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న డిపిఓ విజయ్‌కుమార్

**గుడిబండ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

గుడిబండ గ్రామ సచివాలయాన్ని జిల్లా పంచాయితీ అధికారి విజయ్‌కుమార్ సందర్శించారు. ఈ క్రమంలో ఆయన పంచాయితీ కార్యదర్శిలు సర్పంచులతోనూ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటి పన్ను, నీటి పన్నులను సక్రమంగా వసూలు చేయాలని, అలాగే 15వ ఆర్థిక సంఘం నిధులను సద్వినియోగం చేసుకొని గ్రామాభివృద్ది కోసం వినియోగించుకోవాలని తెలిపారు. అదే విధంగా స్థానికంగా నిధులను సమకూర్చుకోవాలని సర్పంచులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి నాగరాజునాయక్, సర్పంచు కరుణాకర్‌గౌడ్, పంచాయితీ కార్యదర్శిలు మండలంలోని సర్పంచులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భువనేశ్వరి పర్యటనను విజయవంతం చేయండి

**- జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్**



**గుడిబండ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి పర్యటనను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కొన్ని నెలల క్రితం చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక గుడిబండ మండల పరిధిలోని దిన్నే హట్టి గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త ముత్తప్ప గుండెపోటుతో మరణించాడు. ఈ క్రమంలో ఎన్టీఆర్ ట్రస్టు చైర్మన్ నారా భువనేశ్వరి నిజం గెలవాలి పేరిట చేస్తున్న యాత్రలో భాగంగా ఈనెల 15వ తేది దిన్నేహట్టి గ్రామంలో ముత్తప్ప కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు. కావున నారా భువనేశ్వరి పర్యటనలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## గుండుమలకు ఎంపి టికెట్ ఇవ్వండి

**అగళి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

హిందూపురం ఎంపి టికెట్‌ను మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమలతిప్పేస్వామికి కేటాయించాలని అగళి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కోరుతున్నారు. వక్కలిగ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్‌తో పాటు , మాజీ తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాజన్న, షౌకతలిఖాన్, మాజీ సర్పంచు రవికుమార్, మాజీ ఎంపిపిలు బసవరాజు, నరసింహప్ప, బిసి సంఘం నాయకుడు రాజన్న, వాల్మీకి సంఘం నాయకులు రమేష్, సర్పంచు నరసింహమూర్తి తదితరులు డిమాండ్ చేశారు. మడకశిర నియోజకవర్గానికి ఇంత వరకు పార్లమెంట్ టికెట్‌ను కేటాయించ లేదని ఈ సారి ఎంపి టికెట్‌ను మడకశిర నియోజకవర్గానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. గుండుమల తిప్పేస్వామి యాట్రిక్ ఎమ్మెల్సీ, జడ్పి చైర్మన్‌గా, అసెంబ్లీ బిసి వెల్ఫేర్ కమిటీ చైర్మన్‌గా వివిధ రూపాల్లో ప్రజలకు సేవలు అందించారని హిందూపురం పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలను గుండుమల కొనసాగించారని తెలుగుదేశం పార్టీ 2024 ఎన్నికల్లో జెండా ఎగుర వేస్తుందని, పార్టీ అధిష్టానం వారి సేవలను గుర్తించి ఎంపి టికెట్టు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా సేవాలాల్‌జయంతి ఉత్సవాలు



ఉత్సవాల్లో పాల్గొన్న గిరిజన సోదరులు

**అగళి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన గిరిజన అన్నదమ్ములు సేవాలాల్ జయంతి ఉత్సవాలకు మడకశిరలో పాల్గొన్నారు. మడకశిర పట్టణంలో సేవాలాల్ కుల బంధువులంతా చేరి ర్యాలీ నిర్వహించారు. సేవాలాల్ తమ జాతి ఉన్నతికి ఎన్నో సేవలు అందించారని వారి సేవలను కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సేవా లాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడంతోపాటు సభను కూడా గురువారం 12 గంటలకు మడకశిరలో ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

## నేడు చింత ఫలసాయం వేలం పాట

**గుడిబండ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మోరుబాగిలు గ్రామపంచాయితీకి సంబంధించిన చింత చెట్లను నేడు బుధవారం వేలం పాట నిర్వహిస్తున్నట్లు సర్పంచు తిప్పేస్వామి, పంచాయితీ కార్యదర్శి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేలం పాటలో పాల్గొనేవారు 2వేల రూపాయలు ధరావతుత చెల్లించాలని పంచాయితీ షరతులకు లోబడి వేలం పాట నిర్వహించబడునని తెలిపారు.

## భూసేకరణ ప్రక్రియ చేపట్టండి

**-సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్**



అధికారులతో మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్

**పుట్టపర్తి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా నందు విండ్ మరియు సోలార్ పవర్ పార్కులను ఏర్పాటు చేయడానికి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కోర్టు హాల్‌నందు జిల్లాలో సోలార్ పవర్ పనుల భూసేకరణకు సంబంధించి అంశంపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే జిల్లా పరిధిలో 405 ఎకరాల భూ సేకరణ ప్రక్రియ పూర్తయిందని, ఆంధ్రప్రదేశ్ నూతన మరియు పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆదాని సంస్థపనులు చేపట్టిందని, 500 ఎండబ్ల్యూ చిత్రావతి పంపు హైడోర్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయడానికి అదనపు భూమిని తాడిమర్రి మండలం నందు పెద్ద కొట్టాల నందు 24.82 ఎకరాలు కేటాయించాలని, రామగిరి నందు 300 ఎండబ్ల్యూ సోలార్ పవర్ ప్రాజెక్టుఏర్పాటు చేయడానికి 8.44 ఎకరాల భూమిని ఎస్ఇసిఐ వారికి కేటాయించాలని తెలిపారు. భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమలో నెట్ క్యాప్ అధికారి వేణుగోపాల్ రెడ్డి, ధర్మవరం, తాడిమర్రి, కనగానపల్లి, రామగిరి మండలాల రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరి పుట్టపర్తి రాక



నారా భువనేశ్వరీకి స్వాగతం పలుకుతున్న దృశ్యం

**పుట్టపర్తి టౌన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**

మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరికి పుట్టపర్తికి వచ్చారు.శ్రీసత్యసాయి జిల్లాలో రెండురోజుల పర్యటనలో భాగంగా గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో మంగళవారం ఉందయం 11:20గంటలకు పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి విమానాశ్రయానికి చేరుకున్న భువనేశ్వరికి మాజీ మంత్రులు పల్లె రఘునాథ్ రెడ్డి, పరిటాల సునీత, తెదేపా సత్యసాయి జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ, టిడిఇ నాయకుల సంఘం సుధాకర్, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె ఇక్కడి నుండి నిజం గెలవాలికార్యక్రమంలో భాగంగా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ చేసి 51 రోజులు జైల్లో నిర్బంధించినప్పుడు మనస్థాపం చెంది మృతి చెందిన కుటుంబాలను పరామర్శించడానికి ప్రత్యేక కాన్వాయ్‌లో బయలుదేరి వెళ్ళారు.

## విద్యార్థులతో రాజకీయ ర్యాలీ నిర్వహించడం శోచనీయం



మాట్లాడుతున్న గోనుగుంట్ల వర్గం నాయకులు

**ధర్మవరం టౌన్; ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

విద్యార్థులను సమీకరించి రాజకీయ ర్యాలీతో పాటు బహిరంగ సభ నిర్వహించడం స్థానిక అధికారపార్టీ వారి పబ్లిసిటీ పిచ్చికి పరాకాష్టగా నిలుస్తుందని గోనుగుంట్ల సూర్యనారాయణ అనుచరవర్గం అరవిందరెడ్డి, తుంపర్తి పరమేష్, గొట్లూరు చంద్రలు విమర్శించారు. తమ రాజకీయ లబ్దికోసం విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం బాధాకరమన్నారు. వైఎస్ఆర్ విద్యార్థి విభాగం పేరుతో సోమవారం విద్యార్థులతో దాదాపు 2 కిలో మీటర్ల దూరం ర్యాలీతో పాటు బహిరంగ సభ నిర్వహించడాన్ని వారు ఆక్షేపించారు. మంగళవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ ఆ విద్యార్థి సంఘంలో ఎంఎల్ఎ వద్ద రౌడీలుగా ముద్రపడిన కొందరు ఉన్నట్లు వారు తెలిపారు. స్థానిక ఎంఎల్ఎను ధర్మవరం జనం వ్యతిరేకిస్తుండడంతో చేసేదిలేక ఇప్పుడు అభంశుభం తెలియని విద్యార్థులపై వారు దృష్టి పెట్టారని విమర్శించారు. తాను ఒకటి తలిస్తే దేవుడు మరొకటి తలచినట్లు ఈ సభలో కేతిరెడ్డికి విద్యార్థుల నుండి ప్రతిఘటన ఎదురుకావడం గమనార్హమన్నారు. వైసిపి పాలనను విద్యార్థులు అసహ్యించుకుంటున్నారని వారు తెలిపారు. 16వ వార్డు కౌన్సిలర్‌తో కలిసి విద్యార్థులతో డ్యాన్స్ చేయించడం సరికాదని, దీనిపై ఎంఎల్ఎ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు నారాయణస్వామి, డిష్ రాజు, సూర్యనారాయణరెడ్డి, రాము, రామ్మూర్తినాయుడు, నబీరసూల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మూడేళ్లుగా పంచాయితీలకు పైసా ఇవ్వని జగన్

**తాడిమర్రి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**



సర్పంచు భూషణ్

గ్రామీణ అభివృద్ధికి జగన్ ప్రభుత్వం గత మూడేళ్లుగా నిధులు ఇవ్వక పోవ డంతో గ్రామాభివృద్ది నిలిచిపోయిందని నిడిగల్లు సర్పంచు గోనుగుట్ల భూషణ్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పంపిన 8,626 కోట్లు రూపాయలను జగన్ ప్రభుత్వం తన అవసరాలకు వాడుకోవడంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేయ డానికి నిధులు కరువయ్యాయన్నారు. వీధి లైట్లు ఇంటర్నల్ రోడ్లు, మురికి కాలు వల రిపేరి, శుభ్రం చేయడం తదితర నిత్యవసర పనులకు కూడా డబ్బులు కేటాయించకపోవడంతో సర్పంచులు ప్రజల నుంచి మాటలు పడాల్సి వస్తోంద న్నారు. పంచాయితీలకు నిధులు కేటాయించకపోవడంతో ప్రజలు తమను ఉత్సవ మూర్తులుగా చూస్తున్నారన్నారు. కనీసం మార్చి నెలలోనైనా నిధులు మంజూరు చేసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

## 10వ తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్ష

**కొత్తచెరువు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**

బుక్కపట్నం డైట్ కళాశాల నందు ఈ నెల 15 రానున్న 10వ తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి యు.మీనాక్షి ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సమీక్షా సమావేశానికి కడప నూతన ఆర్‌జెడి పి.రాఘవ రెడ్డి హాజరవుతారని ఆమె తెలిపారు. ఈ సమీక్షా సమావేశానకు మండల విద్యాశాఖ అధికారులు 1,2 ఇరువూ తప్పక హాజరు కావాలని ఆమె కోరారు. సమీక్ష అనంతరం ఆర్‌జెడి డిఇఓ కార్యాలయాన్ని సందర్శించనున్నట్లు తెలిపారు.

## సజావుగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

**కొత్తచెరువు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**

శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ జనరల్, వృత్తివిద్య ప్రాక్టికల్ పరీక్షలను మూడవ రోజు సజావుగా నిర్వహించినట్లు ఆర్ఐఓ సురేష్‌బాబు తెలిపారు. ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 4,173 మంది విద్యార్థులకు గాను, 4,050 మంది హాజరైనట్లు 115 మంది గైర్హాజరైనట్లు ఆర్ఐఓ తెలిపారు.

## ఓటర్లకు అనుకూలంగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయండి

**-జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు**

**ధర్మవరం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

ధర్మవరం రూరల్ పరిధిలో ఓటర్లకు పోలింగ్ కేంద్రాలను అనుకూలంగా వుండే విధంగా తగిన ఏర్పాట్లు వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం కలెక్టర్ ఆకస్మికంగా మండలంలోని నిమ్మలకుంట సిసి కొత్తకోట లోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపులు వున్నాయా లేదా తగిన ఫర్నీచర్ వుందా విద్యుత్, తాగునీరు సౌక ర్యాలు వున్నాయా లేదా అన్న విషయాలపై తహాశీల్దార్ రమేష్‌ను అడిగి తెలుసు కున్నారు. పోలింగ్ కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు త్వరలోనే చేయాలని తెలిపారు. ఓటర్లకు పోలింగ్ కేంద్రాలు అనుకూలంగా వుండాలని, దూరం వుండరాదని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులకు తప్పనిసరిగా ర్యాంపులు వుండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎక్కడ ఎటువంటి పొరపాట్లకు తావు ఇవ్వ రాదని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఓలు యోగేశ్వర్‌రెడ్డి, భాస్కర్, విష్ణువర్ధన్, విఆర్ఎలు, తహాశీల్దార్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**కొత్తచెరువు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**

కొత్తచెరువు మండల పరిధిలోని కేశాపురం, నారేపల్లి, మైలసము ద్రం పంచాయతీల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలను శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు మంగళవారం తనిఖీ చేశారు. త్వరలో జరగబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అక్కడ మౌలిక సదుపాయాల కల్పన, వివిధ అంశాలపై సంబంధిత అధికారులతో ఆరా తీశారు. ఆ పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలని అధికారులను సూచించారు. కలెక్టర్ వెంట తహాశీల్దార్ పి.కళావతి, డిప్యూటీ తహాశీల్దార్ స్వాతి, ఎంఇఓలు జాన్ రెడ్డప్పరెడ్డి, జయచంద్ర, విఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన నారా భువనేశ్వరీ

**పుట్టపర్తిటౌన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



బాబయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న నారా భువనేశ్వరీ

నిజం గెలవాలి కార్యక్రమం లో భాగంగా పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని నిడు మామిడి పంచాయతీ గాజుల పల్లి గ్రామానికి చెందిన తెలుగు దేశం కార్యకర్త మునిమడుగు బాబయ్య కుటుంబాన్ని నారా భువనేశ్వరీ మంగళవారం పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను తట్టుకోలేక గుండెపోటుతో బాబయ్య మృతి చెందడం జిరగింది. ఆయన చిత్రపటానికి భువనేశ్వరీ నివాళులర్పించగా, ఆమెను చూసిన కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గుర య్యారు. ఆమె బాబయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాబయ్య కుటుంబ సభ్యులకు రూ.3 లక్షల చెక్కును అందించి ఆర్థికసాయం చేశారు. భువనేశ్వరి రాక సందర్భంగా పుట్టపర్తి లోని శ్రీసత్యసాయి విమానాశ్రయం వద్ద తెలుగుదేశం కార్యకర్తలతో కిటకిట లాడింది. మామిళ్ళకుంట క్రాస్ సమీపంలో మహిళలు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి మంగళహారతులతో ఆమెకు ఘనస్వాగతం పలికారు. అదే విధంగా కప్పల బండలో జై తెలుగుదేశం, జై చంద్రబాబు అంటూ మహిళలు, కార్యకర్తలు రోడ్డుకు ఇరువైపులా నిలబడి నినాదాలు చేశారు. పెదపల్లిలో తెదేపా నాయకులు శ్రీరామ్ ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో చేరుకొని మంగళహారతులతో భువనేశ్వరికీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు పల్లె రఘునాథ్ రెడ్డి, పరిటాల సునీత, శ్రీసత్యసాయి జిల్లా తెదేపా అధ్యక్షులు పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ, టిడిపి నాయకులు సంగాసుధాకర్, జిల్లా కార్యదర్శి సామకోటి ఆది నారాయణ, బ్రాహ్మణపల్లి రామాంజినేయులు, జయప్రకాష్, శ్రీరామ్ రెడ్డి, గూడూరు ఓబిలేసు, జనసేన నాయకులు పత్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## టిడిపి అధికారంలోకి వస్తే గ్రామాభివృద్ధి

**తాడిమర్రి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**



పూలంపల్లిలో భవిష్యత్తుకు బాబు కార్యక్రమం

గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావా లంటే టిడిపి నాయ కులు పేర్కొన్నారు. భవి ష్యత్తుకు బాబు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని పూలంపల్లి, పూల ఓబయ్యపల్లి, గ్రామాల్లో టిడిపి నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా మండల టిడిపి కన్వీనర్ కూచి రాము, దేశం నాయకులు రఘురామ్‌చౌదరి, నిడిగల్లు భూషణ్, ఆత్మకూరు బిసి సెల్ నాయకులు ముసుగు శ్రీనివాసులు, పాపానాయుడు, గణేష్, శివంపల్లి హరినాథ్, సాంబ, తదితరులు పాల్గొన్నారు. కరపత్రాలను పంపిణీ చేసి బాబు పరిపాలనకు సైనికుల్లా పని చేసి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి తమవంతు కృషి చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి, గణేష్, నిడిగల్లు, మోదుగులకుంట, తాడిమర్రి తదితర గ్రామల నుంచి కూడా నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత సంతాన సాఫల్యం పరీక్షా శిభిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**ధర్మవరం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

ధర్మవరం పట్టణంలోని బాబాగడి దగ్గర గల స్పందన హాస్పిటల్‌లో రేపు 14 తారీఖున బుధవారం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంట వరకు ఉచిత సంతాన సాఫల్య పరీక్షా శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు స్పందన ఆసుపత్రి అధినేత డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియాలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మీ ఆశలను శాస్త్ర విజ్ఞానం అనుభవం నైపుణ్యముతో సఫలీకృతం చేయడమే మా లక్ష్యమని తెలిపారు. డాక్టర్ ప్రియాంకరెడ్డి కన్సల్టెంట్ పెరియార్టీ స్పెషలిస్ట్ వైద్య చికిత్సలను అందిస్తూ తగిన సలహాలు, సూచనలు ఇస్తామని తెలిపారు. ఇప్పటికీ ఉచిత శిభిరం నిర్వహించినప్పుడు పాల్గొన్న దంపతులకు మంచి ఫలితాలు కూడా రావడం జరిగిందని తెలిపారు. కావున ఈ శిభిరమును సంతానం లేని వారు సద్వినియోగం చేసుకోవాలసిందిగా ఆయన తెలిపారు.

# యాత్ర-2 సినిమా చాలా బాగుంది

## - అన్ని వర్గాల వారు చూడాల్సిన సినిమా - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త బ్యూరో

జగన్ రాజకీయ ప్రస్థానాన్ని కళ్లకు కట్టినట్లు చిత్రీకరించిన యాత్ర-2 సినిమా చాలా బాగుందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలి పారు. సోమవారం ఉదయం 7:30 గంటలకు అనంతపురంలోని బిగిసి థియేటర్‌లో ప్రత్యేక షో ద్వారా యాత్ర-2 సినిమాను రాప్తాడు నియోజ కవర్గం ప్రజాప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే తోపు దుర్తి ప్రకాష్‌రెడ్డి తిలకించారు. సినిమా ముగిసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యాత్ర-2 సినిమాను దర్శకుడు అద్భుతంగా తీశారు. దివంగత నేత వైఎస్ఆర్ చేసిన మంచిని, ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పొలిటికల్ జర్నీని వాస్తవాలను అతి దగ్గరగా చూపించారు. సీఎం జగనన్న రాజకీయ జీవితం తెలుగు ప్రజలందరికీ తెలుసు, తండ్రి దివంగత నేత వైఎస్ఆర్ మరణాంతరం ఇచ్చిన మాట నిలబెట్టుకునే క్రమంలో ఎదుర్కొ న్న



యాత్ర సినిమాలోని సన్నివేశం



సినిమాను వీక్షిస్తున్న దృశ్యం

ఇబ్బందులు, రాజకీయంగా ఎదుర్కొన్న అడ్డంకులను జగనన్న అధిగమి ంచిన తీరును అభిమానులు మెచ్చేలా సినిమా చూపించారు. కేవలం వైఎస్ ఆర్ అభిమానులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులే కాకుండా అన్ని వర్గాలను మెప్పించేలా సినిమా ఉంది. ప్రతి ఒక్కరూ చూడాల్సిన సినిమా యాత్ర-2 అని తెలిపారు.

### 15న కలెక్టరేట్‌లో రేడియో రైతు దినోత్సవం

అనంతపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త బ్యూరో

15వ తేది గురువారం ఉదయం 10 గంటలకు అనంతపురం కలెక్టర్ ఆఫీస్‌లోగల రెవెన్యూ భవన్‌లో రేడియో రైతు దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆకాశ వాణి కేంద్రం ప్రోగ్రామ్ హెచ్ జి.నాగేశ్వర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కి, మెజిస్ట్రేట్ ఎం.గౌతమి అధ్యక్షత వహిస్తారని, ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ బి.గిరిజమ్మ అనంతపురం శాసన సభ్యులు అనంత వెంకటరామిరెడ్డి మేయర్ మహ్మద్ వసీంవిచ్చే స్తున్నారు. కార్యక్రమంలో రైతులు, శాస్త్ర వేత్తలు జిల్లా అధికారులు పాల్గొం టారు. వివిధ కంపెనీలు డిపార్ట్‌మెంట్ స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తారని తెలియజేశారు.

### తనకల్లు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో చేరికలకు అవకాశం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

2024-25 విద్యా సంవత్సరమునకు ప్రతిభ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపిసి(40), బైపిసి(40) గ్రూపులలో చేరుటకు 80 ఖాళీలు కలిగియున్నాయి. ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభ కళాశాల (బాలికలు), తనకల్లు, శ్రీ సత్యసాయి జిల్లాలో గల విద్యాలయాలలో చేరుటకు జరుగు ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు కోరుతున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి పేర్కొన్నారు. ఇంగ్లీష్, తెలుగు మీడియంలో చదివిన గిరిజన బాలికల దరఖాస్తు చేసుకొనుటకు అర్హులు. దరఖాస్తు ఆన్లైన్‌లో సమర్పించడానికి ఈ నెల 10 నుంచి ఆఖరి తేదీ మార్చి 25వరకు, ప్రవేశ పరీక్ష తేది ఏప్రిల్ 7, పరీక్ష సమయం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు (దరఖాస్తు చేసుకొనుటకు ఉమ్మడి అనంతపురం జిల్లా, శ్రీ సత్య సాయి జిల్లాకు సంబంధించిన గిరిజన బాలికలు మాత్రమే అర్హులు) దరఖాస్తు చేసుకొనుటకు, పూర్తి వివరాలు క ఒరకు గురుకుల వెబ్ సైట్‌లో చూడగలరని అందులో పేర్కొన్నారు. 8309005097లో సంప్రదించాలన్నారు.

### జెఈఈ మెయిన్ తొలి విడత ఫలితాలలో నారాయణ ప్రభంజనం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

నేడు (మంగళవారం) విడుదలైన జెఈఈ మెయిన్ తొలి విడత జనవరి 2024 ఫలితాలలో నారాయణ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చాటి జిల్లా ఫస్ట్‌గా నిలిచారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, బోధన చేసిన సిబ్బందికి, అనంతపురం కోర్ డీన్ బికె.బద్రీనాథ్, డీజీఎం వెంకట రామిరెడ్డి, డీన్ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్స్ రవిశంకర్‌రెడ్డి, శిఖామణి, హిమ బిందు, లక్ష్మన్న, ఓబన్న గౌడ్, జయలక్ష్మి, శ్రీధర్‌బాబు, ఈశ్వరి, ఏజీఎంలు హరి ప్రసాద్, కేశవరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

### జెఈఈ మెయిన్స్‌లో రైతు బిడ్డ ప్రతిభ

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



పి.సతీష్‌కుమార్‌రెడ్డి

జేఈఈ మెయిన్స్‌లో రైతు బిడ్డ ప్రతిభ కనబరిచారు. బుక్కరాయ సముద్రం మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన పాలగిరి లక్ష్మీదేవి కుమారుడైన పి.సతీష్‌కుమార్‌రెడ్డి ఇటీవల నిర్వహించిన జేఈఈ మెయిన్స్‌లో 99.99 పర్సంటేజ్‌తో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. సాధారణ రైతు కుటుంబంలో జన్మించి దేశ స్థాయిలోనే మంచి ప్రతిభను కనబర్చడంతో తల్లిదండ్రులు, బంధువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థికి స్వీట్లు తినిపించి సంబ రాలు చేసుకుంటున్నారు.

### జెఇఇ మెయన్స్‌లో-2024లో షేక్ ముజమ్మిల్ ప్రతిభ

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



షేక్ ముజమ్మిల్

నేడు(మంగళవారం) విడుదల చేసిన జెఇఇ మెయిన్స్ -2024లో షేక్ ముజమ్మిల్ 275/300 మార్కులు 99.96 పర్సంటేజ్ సాధించారు. ఇతని తల్లిదండ్రులు ఇద్దరు టీచర్లుగా పని చేస్తున్నారు. తండ్రి ఎస్.ఖలీముల్లా, బుక్కరాయ సముద్రం మండలంలో టీచర్లు, తల్లి డి.నజ్హత్ కౌసర్ అనంత పురం టౌన్‌లో టీచర్‌గా పని చేస్తున్నారు. ఎస్.ముజమ్మిల్ (ఎస్.ముజమ్మిల్) ఇంటర్, నారాయణ జూనియర్ కాలేజీతో హైదరాబాద్‌లో చదువుతున్నాడు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 467/470 మార్కులు వచ్చాయి.

### అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు - ఎస్ఐ

శింగనమల,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



పట్టుబడిన మద్యం బాటిళ్లు

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రూరల్ డిఎస్పీ పర్యవేక్షణలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఉత్తర్వుల మేరకు శింగనమల ఎస్ఐ చంద్రశేఖర్‌కు అందిన సమాచారం మేరకు మంగళవారం మండల కేంద్రంలో అనుమతి లేకుండా మద్యం అమ్ముతున్న వ్యక్తిని పట్టుకుని అతని వద్ద నుంచి 11 (180ఎంఎల్) మద్యం బాటిళ్లను పట్టుకుని సీజ్ చేయడం జరిగింది. మద్యం అమ్ముతున్న జల్లి లక్ష్మినారాయణ (65)ను అరెస్టు చేసినట్లు తెలిపారు.

### వివాహానికి ఆర్థిక సాయం - చిన్నంపల్లి సర్పంచ్ శివశంకర్ వితరణ

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:



ఆర్థిక సాయం అందజేస్తున్న సర్పంచ్ శివశంకర్

రాప్తాడు నియోజకవర్గం అనంత రూరల్ మండలం చిన్నంపల్లి పంచాయితీ మల్లయ్య కాలనీకి చెందిన పేదింటి అమ్మాయి వివాహ సందర్భంగా రూరల్ మండల చిన్నంపల్లి సర్పంచ్ శివశంకర్ రూ.5116 ఆర్థిక సహాయంను అందజేశారు. ఈ సందర్బగా ఆయన మాట్లాడుతూ మల్లయ్య కాలనీకి చెందిన శేఖర్ ,అంజలి కుమార్తై అయిన పేదంటి అమ్మాయి కావ్య వివా హనికి రూ.5116 ఆర్థిక సహాయంను అమ్మాయి తల్లిదండ్రులకు అందజేయడం జరిగిందన్నారు.అదే విధంగా పేద కుటుంబాలు ఎవరైన తమకు ఆర్థిక సహాయం చేయాలని నా దగ్గకు వచ్చిన ప్రతి ఒక్కరికి నా వంతు సహాయంగా నాకు తోచిన ఆర్థిక సహాయంను అందించడం జరుగుతుందన్నారు.

### సంగమేశ్వర స్వామి జోడి లింగాల ఆలయ అధికారిగా పదవి బాధ్యతలు

#### - ఎండోమెంట్ ఆఫీసర్ రమేష్‌బాబుకు స్వాగతం పలికిన ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులు

కూడేరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



ఈఓ రమేష్

స్థానిక మండల కేంద్రంఓలని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయ ఈఓగా రమేష్ మంగళవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, చైర్మన్ రాయదుర్గం కిష్టప్ప, స్థానిక ఎంపిటిసి తోపుదుర్తి వెంకట లక్ష్మమ్మ, కమిటీ సభ్యులు శంకర్‌రెడ్డి, అలివేలమ్మ, ప్రతి భా భారతి, ఆర్.శ్రీనివాసులు, సంగప్ప, మంగళ లక్ష్మినారాయణ, ఆలయ అర్చకుడు మహేష్ ఆలయ సిబ్బంది స్వాగతం పలుకుతూ ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎండోమెంట్ ఆఫీసర్ రమేష్ మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధి కోసం ప్రజల సహాయ సహకారంతో అభివృద్ధి చేస్తామని సందర్భంగా ఆయన విలేకరులు తెలియజేశారు.

### త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారం

అనంతపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త బ్యూరో



త్రి సభ్య కమిటీ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

జిల్లా మత్స్య, సహకార శాఖకు ప్రభుత్వం ముగ్గురితో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసిన సందర్భంగా ఈరోజు మత్స్యశాఖ సంచాలకుల వారి కార్యాల యం లో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం, జిల్లా మత్స్య సంచాలకుల వారి కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పక్కీరయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమా వేశంలో డిప్యూటీ డైరెక్టర్ మత్స్య శాఖ, బెస్ట్ కార్పొరేషన్ డైరెక్టర్ కెవి. రమణ, ఉమ్మడి జిల్లాల మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిడి మాట్లాడుతూ.. జిల్లాలో మత్స్య సహకార సంఘాలు సరిగా లేవని, వాటిని సరిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పాలనకు సలభ్యంగా త్రి సభ్య కమిటీని ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు. బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ కె.వి.రమణ మాట్లాడుతూ. . త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేయడంలో మత్స్య శాఖ మంత్రి సీదిరి అప్పల రాజు పాత్ర ఎనలేనిదని, అతనిని జిల్లా బెస్త జాతి ఎల్లప్పుడు గుర్తుపెట్టుకుంటుందని కొనియాడారు. అలాగే త్రిసభ్య కమిటీ ఏర్పాటుకు తోడ్పాటు అందించిన స్థానిక గుంతకల్లు శాసనసభ్యులు, శింగనమల, అనంతపురం, రా ప్తాడు, ఉరవకొండ మాజీ శాసనసభ్యులు విశ్వేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియ జేశారు.

### పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వాగతం పలికిన వీరాంజినేయులు



పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పూల బొకేను అందిస్తున్న దృశ్యం



ఎమ్మెల్సీ తలసీల రఘురామ్‌తో ఎం.వీరాంజినేయులు

శింగనమల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ఈ నెల 18వ తేదిన రాప్తాడులో జరిగే సిద్ధం సభకు విచ్చేయనున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో సభ ఏర్పాట్లను పరిశీలించడానికి మంగళవారం విచ్చేసిన రాష్ట్ర విద్యుత్, సైన్స్ అండ్ టెక్నాలజీ అటవీ పర్యవరణ, భూగర్భ గనుల శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని నియోజకవర్గ సమన్వయ కర్త ఎం.వీరాంజి నేయులు మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందించారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యటన కోర్డినేటర్ తలసీల రఘురామ్‌ని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సిద్ధం సభకు జిల్లాలోని ప్రజలు వైకాపా కుటుంబ సభ్యులు ప్రభంజనంగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వీరి వెంట ఏపి నాటక అకాడమిచైర్ పర్సన్ సిహెచ్ ప్రమీళ, బికెఎస్ జడ్పిటిసి నీలం భాస్కర్, శ్రీనివాస్‌నాయక్, బండమీదపల్లి లోకనాథ్ తదితరులు పాల్గొన్నారు.

### చిత్రలేఖనంలో కిరణ్‌కుమార్ ప్రతిభ

శింగనమల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



బహుమతి అందుకుంటున్న విద్యార్థి కిరణ్‌కుమార్

జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగిన 4వ సంవత్సరం అనంత బాలోత్సవం కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి పాఠశాల విద్యార్థులు వేల సంఖ్యలో పాల్గొన్నారు. మండల పరిధిలోని సోదనపల్లి జిల్లా పరిషత్ హై స్కూలులో 9వ తం గతి చదువుతున్న కిరణ్‌కుమార్ చిత్రలేఖనంలో మొదటి బహుమతి సాధిం చారు. చిన్న వయస్సు నుంచే చిత్రలేఖనంలో ప్రతిభను కనబరుస్తూ ఎటువ ంటి బొమ్మలైనా సునాయాసంగా వేస్తూ చదువులో కూడా చక్కటి ప్రతిభను కనపరుస్తుండటంతో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

### అక్రమంగా ఇసుక తరలింపు.. ట్రాక్టర్లు స్వాధీనం

శింగనమల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



అక్రమ ఇసుక ట్రాక్టర్లతో పోలీసులు

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రూరల్ డిఎస్పీ పర్యవేక్షణలో శింగ నమల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఉత్తర్వుల మేరకు శింగనమల సబ్ ఇన్స్‌పెక్టర్ చంద్రశేఖర్ తనకు అందిన సమాచారం మేరకు మండల పరిధిలోని తరిమెల గ్రామంలోని గార్లదిన్నెకు అక్రమం గా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను, వ్యక్తులను అదుపులోకి తీసుకుని మైన్స్ అండ్ జియాలజీ శాఖ అధికారులకు స్వాధీనం చేసినట్లు ఎస్ఐ తెలిపారు. తనతోపాటు దాడుల్లో ఎఎస్ఐ చితంబరప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

### అంగన్వాడి సెంటర్లును తనిఖీ చేసిన విజిలెన్స్ కమిటీ సభ్యులు

ఆత్మకూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



అంగన్వాడి సెంటర్లును తనిఖీ చేస్తున్న విజిలెన్స్ కమిటీ సభ్యులు ఓ.పెద్దన్న

మండల పరిధిలోని ఆత్మకూరు, పి.యాలేరు, ఒడ్డిపల్లి, పంపనూరు గ్రామాల అంగన్వాడి సెంటర్లును మంగళ వారం జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు ఓ.పెద్దన్న ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల హాజరు శాతం పూర్తి స్థాయిలో ఉండేలా చొరవ చూపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పౌష్ఠిక ఆహారమును బాలింతలకు,గర్భవతులకు,పాఠశాలకు వచ్చేపిల్లలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం మంచి పౌష్ఠిక ఆహార ం ఇవ్వాలని అంగన్వాడి టీచర్లుకు,ఆయాలకు తెలియజేశారు.విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించి పిల్లలను తప్పని సరిగా సెంటర్‌కు వచ్చే విధంగా చొరవ చూపాలని తెలిపారు.పిల్లలకు,బాలింతలకు ఇస్తున్న బాలమృతం, గుడ్లు, ఆహారం, పాలు,కిట్లును జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు ఓ.పెద్దన్న పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు,ఆయ్యాలు తదితరులు పాల్గొన్నారు.

### మన డిమాండ్లపై సరైన స్పందన లేదు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

.గ్రూప్ ఆఫ్ మినిస్టర్ మీటింగ్‌లో మన ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్స్‌స డిమాండ్లపై సానుకూలం గా స్పందించలేదని జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్‌టిటిఓ అధ్యక్షులు రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు, ఎపిటిఎఫ్ 19 38 అధ్యక్షులు రవికుమార్, ప్రధాన



ఐక్యమత్యాన్ని చాటుతున్న నేతలు

కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, ఎపిటిఎఫ్ 257 రాష్ట్రప్రధాన కార్యదర్శి బి.నరనసింహులు, అధ్యక్షులు వెంకటేష్, కార్యదర్శి సిరావుద్దీన్, పెంక్షన్ అధ్యక్షులు పెద్దన్న గౌడ్, కార్యదర్శి జయరామప్ప, వర్క్ చార్జ్‌డ్ ఎంప్లాయీస్ ప్రెసిడెంట్ బాల కుళ్ళా య ప్పలు పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ. .మనకు రావాల్సిన దాదాపు 23000 కోట్ల బకాయిల్లో 5వేల కోట్లు మార్చి నెలాఖరులోగా క్లియర్ చేస్తామని చెప్పారన్నారు. మనం ఒక రెండు రోజుల్లో జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ, 3 సంవత్సరాల సరెండర్ లీవ్, అరియర్, పిఆర్‌సి అరియర్ చెల్లించాలని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పెంచాలని, పది సంవ త్సరాల సర్వీస్ ఉన్న వారిని కాంట్రాక్ట్‌లోకి మార్చాలని కోరారు.

# సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధికి పాటుపడండి

## - నూతన తహశీల్దార్, ఎంపిడిఓలను సన్మానించిన పెమ్మక చెన్నకేశవరెడ్డి

పామిడి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

పామిడి తహశీల్దార్ చంద్రశేఖర్‌నాయక్, ఎంపీడిఓ శ్రీనివాస్‌రావులు ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధికి పాటుపడాల్సిన అవసరం ఎంతైనా వుందని వైసీపీ నేత, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశ వరెడ్డి పేర్కొన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల నేపద్యంలో ఇక్కడ తహశీ ల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న సునీతాబాయి, ఎంపీడీఓగా విధులు నిర్వహి స్తున్న ప్రభాకర్‌నాయక్ బదిలీపై వెళ్ళగా వారి స్థానంలో నియమిం పబడ్డ తహశీల్దార్ చంద్రశేఖర్‌నాయక్, ఎంపీడిఓ శ్రీనివాస్‌రావులను మంగళవారం వైసీపీ నేత, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా నూతన తహశీల్దార్ చంద్రశేఖర్‌నాయక్, ఎంపీడిఓ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ప్రతిఒక్కరి సహాకారం ఉంటేనే అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని తద్వార అభివృద్ధి సాధ్యమవు తుందని తెలిపారు. అధికారులకు పదోన్నతి, బదిలీలు సర్వసా దారణమే అని తాము ఎక్కడ విధులు నిర్వర్తించినా అక్కడి ప్రాంత అభివృద్ధి, ప్రజాభ్యున్నతికి కృషి చేయటం మా కర్తవ్యం అన్నారు. గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్న కేశవరెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల కోసమే నియమింపబడ్డ మీరు ఎన్నికల విధులను సమర్ధవంతంగా నిర్వర్తిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులను అధిరోహించాలని సూచించారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. ఈకా ర్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు, ఎద్దుల పల్లి మాజీ సర్పంచ్ చుక్కలూరు రామకృష్ణారెడ్డి, అనుం పల్లి సర్పంచ్ నారాయణస్వామి, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మెన్ రామచంద్ర, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ముంటి మడుగు సూరి, బిసి సంక్షేమ సంఘం కార్యదర్శి నక్కా నారప్ప, నాయకులు సల్లు బాయ్, తవిశెల కృష్ణారెడ్డి. కత్రిమల చంద్రశే ఖర్‌రెడ్డి, వంకరాజుకాల్వ నరశింహ, పుల్లయ్య, శివారెడ్డి, జాఫర్, సుంకన్న, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.



నూతన తహశీల్దార్, ఎంపిడిఓలను సన్మానిస్తున్న పెమ్మక చెన్నకేశవరెడ్డి

# కళాకారుల అభ్యున్నతికి పాటుపడుతాం

## - భజన పోటీల మొదటి బహుమతి రూ.15 వేలను అందించిన ఎంపీపీ భోగాతి

పామిడి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

కళాకారుల అభ్యున్నతికి పాటుపడుతామని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గుంతకల్లు మండలం కదిరిపల్లి గ్రామంలో వెలసిన ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయ 5వ వార్షికోత్సవాన్ని పురష్కరించుకుని మంగళవారం రాష్ట్రస్థాయి భజన పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం సాంస్కృతిక కళలను ప్రోత్సహిస్తూ కళాకారుల అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. అంతరించిపోతున్న గ్రామీణ కళలకు పూర్వవైభవాన్ని తీసుకొస్తూ కళాకారుల సంక్షేమానికి పాటుపడుతానని తెలిపారు. భజన పోటీల్లో మొదటి బహుమతి రూ. 15 వేలను అందజేసిన ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డికి గ్రామస్థులు, కళాకారులు కృతజ్ఞతలు తెలియజేశారు. అంతకుముందు ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డికి కళాకారులు ఘనస్వాగతం పలుకగా దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేట్టిన ఆయనను ఆలయ అర్చకులు సన్మానిం చారు. ఈకార్యక్రమంలో వైసీపీ కిసాన్‌సెల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ బెల్లాల రమణారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాస్ ఆచారి, టివీఎస్ షోరూం నిరా ్వహకులు శ్రీనివాస్‌రెడ్డి, రామాంజ నేయులు, భాష్కర్‌రెడ్డి, రామేశ్వర్‌రెడ్డి, సుంకన్న, రాము, జనార్దన్‌రెడ్డి, గోపాల్, జనార్దన్‌రెడ్డి, పాండురంగారెడ్డి, గ్రామస్థులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

# రాయలసీమ స్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి మాజీ పిసిసి అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజానాథ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16న అనంతపురం జిల్లా కేంద్రంలో రాయలసీమ స్థాయి శిక్షణా తరగతులు నిర్వహించనున్నామన్నారు. ఈ కార ్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐసిసి సభ్యులు, ఏపిసిసి వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్యం ఠాగూర్ రానున్నారన్నారు. ఈ సమావేశంలో రాయలసీమ ప్రధాన సమస్యలపై చర్చించడం జరుగు తుందన్నారు. రాష్ట్రాల నీటి ఒప్పందం ప్రకారం కృష్ణా బేసిన్ నీళ్ల వాటా పంపకం జరుగుతున్నదన్నారు. ఈ ఏడాది వర్షాలు లేకపోవడంతో హంద్రీనీ వా బ్యాక్ వాటర్‌తో మాకు కావాల్సిన నీరు అందలేదు మేము సంవత్సరానికి రెండు పంటల గురించి ఆలోచించడంలేదని కనీసం రెండు సంవత్సరాలకైనా ఒక పంటైనా వస్తుందని ఆశిస్తున్నామన్నారు. హంద్రీనీవా అన్నది అనంత పురం జిల్లా అవసరాల కోసం నిర్మించిన ప్రాజెక్ట్ 33 లక్షల మందికి తాగునీరు అందించే ప్రాజెక్ట్ అన్నారు. జిల్లాలోని అన్ని చెరువులకు నీరు నింపిన తరువాత వేరే ప్రాంతాలకు ఇవ్వాలని లేకపోతే తగాదాలను మనుషుల మధ్య సృష్టించకండన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయ కులు కాపు గాజుల వాసు, నజీర్, ఒబిసి చైర్మన్ రామ్‌చరణ్‌యాదవ్, జిల్లా ఉపా ధ్యక్షులు వడ్ల ఆంజనేయ లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమామ్, రాయదుర్గం కోరి నాగరాజు, వడ్డె చిన్నప్పయ్య, జిల్లా సెక్రటరీ ఇంద్రావతి, ఓబు లేసు, సోని, సీనా, మైనార్టీ జిల్లా అధ్యక్షులు ప్రజుల మైనార్టీ నగర అధ్య క్షులు శర్మాస్‌వలి, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పరమేశ్వర్‌రెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఓబులేసు, ఉరవకొండ అమర్, కృష్ణ, హరి, ఎస్‌సి సెల్ మహిళా నాయకురాలు కవిత, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శైలజానాథ్

# బంజారా జాతి బిడ్డకు ప్రభుత్వం శుభవార్త

## - సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు అధికారికంగా జరపాలని నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం
## - ప్రతి ఏటా ఫిబ్రవరి 15వ తేది సేవా లాల్ మహారాజ్ జయంతి వేడుకలు జరపాలని జీవో జారీ
## - అనంతపురం జిల్లా స్థానిక పండుగగా అధికారికంగా వేడుకలు నిర్వహించాలని ఉ త్తర్వులు

అనంతపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త బ్యూరో

బజారా జాతి బిడ్డలకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు అధికారికంగా జరపాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి ఏటా ఫిబ్రవరి 15వ తేదిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు జరపాలని జీవో జారీ చేసింది. అనంతపురం జిల్లా స్థానిక పండుగగా అధికారికంగా వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడంతో బంజారా జాతి బిడ్డలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల అనంతపురం జిల్లా ఉరవకొండ పర్యటనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డిని కలిసి సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్ కొరవడంతో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక జయంతి వేడుకలు నిర్వహించాలని జీఓ విడుదల చేయడం జరిగింది. రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్ పోరాటం ఫలించడంతో యావత్ బంజారా జాతి గర్వించింది. 2024 ఫిబ్రవరి 15వ తేదిన అనంతపురం జిల్లా, గుత్తి మండలం సేవా ఘడ్‌లో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించాలని అదే విధంగా స్థానిక పండుగగా అధికారికంగా గుర్తించింది. ప్రతి ఏటా ఫిబ్రవరి 15న బంజారా జాతి బిడ్డల ఆరాధ్య దైవం పండుగను పురస్కరించేందుకు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఉత్తర్వులు రావడంతో బంజారా జాతి బిడ్డలు రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.





సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయం

సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మూల విరాట్

# ఉపాధి కేంద్రంగా అనంత నగరాన్ని తీర్చి దిద్దుతాం

## - అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో అనంతపురం నగరాన్ని ఉపాధి కేంద్రంగా తీర్చి దిద్దబోతున్నామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఇంటింటికీ వైసీపీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నగరంలోని 42వ డివిజన్‌లో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఇంటటింటికీ వె ళ్లి 56 నెలల వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని వివరించే బ్రౌచర్లను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సహకా రంతో అనంత పురం నగరంలో గతంలో ఎన్నడూ జరగనంత అభివృద్ధి జరిగిందన్నారు. వైసీపీ పాలనలో రెండేళ్లకుపైబడి కోవిడ్‌తో ఇబ్బంది పడినా మిగిలిన మూడేళ్లలోనే రోడ్లు, డ్రైనేజీలను అభివృద్ధి చేయడంతోపాటు మౌలిక వసతులు పెంపొందించడం జరిగిందన్నారు. అనంత పురం నగరంలో పెద్ద ఎత్తున రోడ్ల అభివృద్ధి చేపట్టడంతో వ్యాపార రంగ అభివృద్ధి విస్తరించిందన్నారు. తద్వారా వ్యాపారం పెరిగి ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. వైసీపీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ప్రజలంతా భావిస్తున్నారన్నారు. మరోమారు వైసీపీని గెలిపించేందుకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారన్నారు.

ప్రజా మద్దతుతో మరోమారు వైసీపీ అధికారం చేపట్టి రానున్న రెండు మూడేళ్లలో అనంతపురం నగరంలో మిగిలిన పనులను కూడా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు.



సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

CHANGE OF NAME

I, MIRAPAKAYALA NIZAM BASHA (OLD NAME) S/O SYED NOORULLA SAB, H.N-1-1-1, BRAHMANAPALLI, SOMANDEPALLI, S.S DT CHANGING MY NAME FROM MIRAPAKAYALA NIZAM BASHA (OLD NAME) TO SYED NIZAMBASHA (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED AS SYED NIZAMBASHA (NEW NAME) FOR ALL PURPOSES.

CHANGE OF NAME

I, SAYYAED NOORULLASAB (OLD NAME) S/o SAYYED BARAN SAB, H.N-1-1-1, BRAHMANAPALLI, SOMANDEPALLI, S.S DT CHANGING MY NAME FROM SAYYAED NOORULLASAB (OLD NAME) TO SYED NOORULLASAB (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED AS SYED NOORULLASAB (NEW NAME) FOR ALL PURPOSES

# రూ.కోట్లలో కెవి కన్‌స్ట్రక్షన్ కుచ్చు టోపీ

## -న్యాయం చేయాలంటూ మీడియా ఎదుట బాధితులు వేడుకోలు

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



మాట్లాడుతున్న బాధితులు

క్లాసిక్ హోం పేరుతో కెవి కన్‌స్ట్రక్షన్ నిర్వహకుడు (బిల్డర్) కాకుమాని వరుణ్‌కుమార్ రూ.కోట్లు వసూలు చేసి మోసం చేశారని బాధజతులు రంజిత్, సహ నిర్వహకులు చిత్రాల రవీంద్రనాథ్‌లు వాపోయారు. మంగళవారం నగరం లోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. నఅంతపురం మండలం క్కలపల్లి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 72ఏ2, 721ఏ, 36 1జిలలో 1.11 ఎకరాల్లో కెవి కన్‌స్ట్రక్షన్ నిర్వహకుడు కాకుమాని వరుణ్‌కుమార్ క్లాసిక్ హోం పేరుతో డెవలపర్ కింద వెంచర్ వేశారన్నారు. అందులో 15 విల్లాలు (భవంతులు) నిర్మిస్తానంటూ కొంత మందితో వ్యాపారం కుదుర్చుకున్నారన్నారు. దీంతో పలువురు బ్యాంకు రుణాలు తీసుకుని జీపి పొందిన వరుణ్‌కుమార్‌తో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. అయితే ఈ భవంతులు నిర్మించడానికి పార్టనర్‌గా సహకరించానలి కోరడంతో తాను నమ్మి విడతల వారీగా రూ.65 లక్షల దాకా వరున్‌కుమార్ అందజేసినట్లు చిత్రాల రవీంద్రనాథ్ తెలిపారు. వచ్చిన లాభంలో 41 శాతం స్తానని నమ్మబలికి అగ్రిమెంట్ కూడా రాసిచ్చారన్నారు. ఇదంతా 2018 సంవత్సరం నుంచి జరుగుతోందని, నేటికీ ఎలాంటి భవంతులు నిర్మించకుండా కాలయాపన చేస్తున్నారని వాపోయారు. బ్యాంకు నుంచితెచ్చిన రుణాలు నెలవారీ కంతులుగా బాధితులు చెల్లిస్తూ ఇబ్బందులు పడుతున్నా రన్నా రు. భవంతులు త్వరగా నిర్మించి ఇవ్వాలని కెవి కన్‌స్ట్రక్షన్ నిర్వహకుడు వరుణ్ నిలదీయగా, ఏమి చేసుకుంటారో చేసుకోండని డబ్బులు కూడా ఇచ్చేది లేదంటూ బుకాయించడమే కాకుండా బెదిరింపులకు దిగుతు న్నారన్నారు. దీంతో బాధితులు, పార్టనర్స్ చేసేది ఏమీ లేక జిల్లా పోలీసు ఉ న్నతాధికారిని ఆశ్రయించి ఫజర్యాదు చేయడంతో కేసును ఫోర్త్ టౌన్ పోలీస్‌స్టేషన్‌కు రెఫర్ చేశారని, అక్కడకు వెళితే తమకు న్యాయం జరగలేదని వాపోయారు. త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కూడా ఇదే విషయంపై ఓ బాధిత మహిళ కేసు నమోదు చేసిందన్నారు. కెవి కన్‌స్ట్రక్షన్ చేసిన మోసాన్ని వెలుగులోకి తీయగా, 2018లోనే ఐటి రిటర్న్లు చెల్లింపులు చేయలేదని, జీఎస్టీ, పాన్‌కార్డు రద్దు చేసినట్లు తెలిసిందన్నారు. వెంటనే జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి జీపి పడాక్యుమెంట్‌ను రద్దు చేయాలని జిల్లా రిజిస్ట్రా ర్‌ను సైతం కోరామన్నారు. ఇంతటి మోసాన్ని ఒడిగట్టిన బిల్డర్ కాకుమాని వరుణ్‌కుమార్‌పై జిల్లా ఉన్నతాధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మీడియా ద్వారా వేడుకుంటున్నామని బాధజతులు రంజిత్, చిత్రాల రవీంద్రనాథ్ తెలిపారు.

04ATP13_04ATP13.qxd 13-02-2024 PM 11:29 Page 1



# వైఎస్ఆర్ ఆసరా నాల్గవ విడత పంపిణీ



మహిళా సంఘాలకు ఆసరా చె క్కును పంపిణీ చేస్తున్న ఎంపి



సభకు హాజరైన మహిళ సంఘం సభ్యులు

శెట్టూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

శెట్టూరు మండల కేంద్రంలోని ఎంపిపి ఫౌండేషన్ ప్లస్ స్కూల్లో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ ఆసరా నాల్గవ విడత పంపిణీ కార్యక్ర మానికి ఎంపి తలారి రంగయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగ న్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఆసరా, చేయూత, విద్యాదీవెన, వసతి దీవెన లాంటి పథకాల ద్వారా మహిళల అకౌంట్‌లో వేస్తున్న సొమ్ము వృథా కావడం లేదన్నారు. మహిళలంతా తమకు అందించిన సొమ్ము ను తమ కుటుంబాలను అభివృద్ధి కోసం వినియోగించడం కనిపిస్తోం దన్నారు. చిరు వ్యాపారాలు చేసుకోవడమో, ఉన్న వాటిని మరింత అభివృద్ధి చేసుకోవడమో చూస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాల కారణంగా నేడు కుటు ంబ విషయాల్లో మహిళలు నిర్ణయా త్మకంగా వ్యవహరిస్తున్నారని ప్రశంసిం చారు. అనంతరం ముఖ్యమ ంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, స్వయం సహాయక సంఘాల సభ్యులకు 4,15,820 00 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నరసింహులు, యు ఆర్‌డి రఘునందన్‌రావు, ఏరియా కోఆర్డినేటర్ రాధ్యారాణి, ఎపిఎం, సద్దాన ప్ప, వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, జడ్పిటిసి కె.మంజు నాథ్, ఎంపిపి లక్ష్మిదేవి సోమనాథరెడ్డి, వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ శివన్న యాదవ్ జెసిఎస్ కన్వీనర్ తీన్మార్ తిమ్మరాజు, వైస్ ఎంపిపిలు, ముత్యాలు చెవుల కిష్టప్ప, సింగిల్ వ ఇండో అధ్యక్షులు ఎర్రిస్వామి, సర్పంచులు, ఈరన్న, గంగన్న, సత్యనారా యణరెడ్డి, సింగరి వన్నూరు స్వామి, గొర్ల గంగాధర, వెంకటేషులు, ప్రకా ష్, విరుపాక్షి గౌడ్, మాజీ సర్పంచు బొమ్మజ్జి రమేష్, ఎంపిటిసిలు నరసిం హులు, మల్లేష్, ప్రహ్లాద్, జిల్లా క్రిష్టియన్ మైనార్టీ ఉపాధ్యక్షులు మిద్ది సుధాకర్, నాయకులు, హరినాథ్‌రెడ్డి తిప్పేస్వామి ఎమ్మెఎస్‌రాయుడు, పోస్ట్ రామకృష్ణ, రామాంజినేయులు, పెదరాయుడు, మంజునాథరెడ్డి, హాజ మావళి, టైలర్ వన్నూరుస్వామి, గజ్జివన్నారు. స్వామి సచివాలయం సిబ్బంది వాలెంటీర్లు, మహిళ స్వయం సహాయక సంఘాల సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శంఖారావం కు మద్దతుగా బికెయస్‌లో బహిరంగ సభ

## శింగనమల నియోజకవర్గం సెంట్‌మెంట్ నియోజకవర్గం
## 2024 ఎన్నికల్లో టిడిపి జెండా ఎగరవేస్తాం ద్విసభ్యకమిటీ సభ్యులు



మాట్లడుతున్న ద్విసభ్యకమిటీ సభ్యులు



ర్యాలీలో పాల్గొన్న టీడిపి నాయకులు

బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

రాష్ట్రంలో రాజకీయంగ శింగనమల నియోజకవర్గంకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది శింగనమల నియోజకవర్గం 1978 సంవత్సరంలో ఏర్పడ ింది అప్పటి నుండి ఇప్పటి వరకు నియోజకవర్గంలో ఏ పార్టీ ఇక్కడ గెలుపొందు తుందో అదేపార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఆనవాం ఋతిగా వస్తూఉంది. 2024లో నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగవేస్తామ ని ద్విసభ్యకమిటి సభ్యులు ఆలం నరసానాయుడు,ముంటిమడుగు కేశవరెడ్డి ,టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు,నియోజకవర్గం పరిశీల కులు గుర్రప్ప నాయుడు,పర్వతనే నిశ్రీధర్‌బాబు, రామలింగారెడ్డి, మండల కన్వీనర్ అశోకుమార్, కేశన్న,మాజి సర్పంచు లక్ష్మినారాయణ తోపాటు పలువురు ముఖ్య నాయకులు అన్నారు.మంగళవారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన శంఖారావం కార్యక్ర మానికి మద్దతుగా ద్విసభ్య కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భారీ భహిరంగసభ నిర్వహించారు.ఈ సమావేశానికి నియోజకవర్గం నుండి పెద్దసంఖ్యలో టిడిపి నాయకులు,కార్యకర్తలు టిడిపి అభిమానులు పెద్ద ఎత్తున హాజరైనారు.

బుక్క రాయసముద్రం ఆర్‌టీసీ బస్టాండ్ నుండి పెద్దమ్మ గుడివరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగ పలువురు నాయకులు మాట్లడుతూ రాష్ట్రంలో రాక్షసపాలన నడుస్తూ ఉంది,గత 4సంవత్సరాల 9 నెలల్లో వైసీపీ నాయ కులు అనేక అక్రమాలకు పాల్పడ్డార్ రాష్ట్రన్ని రావణ కాష్టంగా తయారు చేశారు.2024లో జగన్ ప్రభుత్వన్ని ఇంటికి పంపడానికి సిద్ధం,దీనికి ప్రతి కార్యకర్త సైనికులాగా పనిచేయాలన్నారు.గత 3 సంవత్సరాల నుండి శింగనమల నియో జకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు చేపట్టిన యువగళం పాదయాత్ర,రాష్ట్రనికి ఇదేంఖ ర్మ, బాబుష్యూరిటీ భవిష్యత్‌గ్యారెంటీ,టీడీపి సభ్యత్వం తదితర కార్యక్ర మాలన్ని విజయవంతం చేశారు. టిడిపి కార్య కర్తలకు అండగా ఉం టూ వారికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంన్నారు. ద్విసభ్యకమిటీ సభ్యులు ఎవరి ని ప్రతిపాదిస్తే వారికే టికెట్ కేటాయింస్తే వారిని అత్యదిక మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు.కొందరు నాయకులు మాకే టికెట్ ఖరారు అయిం దని గ్రామాల్లో చెప్పుకుంటూ తిరుగుతున్నారు అలాంటి వారి మాటలను నమ్మెద్దు.చంద్రబాబునాయుడు ఇంతవరకు ఎవరికి టికెట్ ఖరారు చెయ్య లేదు,మన అజెండా 2024లో చంద్రబాబు నాయుడు ను ముఖ్య మంత్రిని చేయడం కోసం ప్రతి కార్యకర్త సైనుకునిలాగ పనిచేయా లన్నారు. టీడీపీ ప్రభుత్వంలోనే ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీలకు న్యాయం జరుగుతు దన్నారు.

# మార్పు అంటే ఇది..! అది కాదు..! కండువాల మార్పుపై చర్చోపచర్చలు..!



వైసీపీ కండువా కప్పుకున్న పిన్నేపల్లి గ్రామస్థులు



తెదేపాను వీడి వైకాపాలో చేరిన దైవాలమడుగు వాసులు



వైకాపా కండువా కప్పుక్కు చందన తెదేపా కార్యకర్తలు

తాడిపత్రి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్తః ఎన్నికలు సమీప ిస్తున్న కొద్దీ గ్రామా ల్లో చేరిక లు ముమ్మరంగా సాగు తు న్నాయి. ఎవరు ఏ పార్టీలో చేరు తున్నారో తెలియని పరి స్థితి నెలకొంటోంది. యాడి కిలో గత వారంలో ఓ ప్రధాన పార్టీలో చోటు చేసుకున్న చేరికలను చూసి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలే ముక్కున వేలేసుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది. అప్పటికే ఆ పార్టీలో ఉన్న నాయకుని తల్లికి ఓ కండువా, నియోజకవర్గ కేంద్రంలో చేరివ చ్చిన వారినే మండలానికి వచ్చినప్పుడు మళ్లీ ఆ పార్టీ ప్రధాన నాయకుని పక్కన నిల్చోబె ట్టి పార్టీలో చేరుతున్నట్లు కండువాలు వేసి ప్రచారం చేసుకోవడం చూసి స్థానికులు నవ్వుకుంటున్నారు. ఆ పార్టీ నాయకుడు ఓ సీనియర్ కార్యకర్త వద్దకు వెళ్లినప్పుడు తాను 1983 నుంచి పార్టీలో కొనసాగు తున్నానని చెబుతున్నా స్థానిక నాయకులు ఆ పార్టీ నాయకుని చేత ఆ కార్యకర్తకు కం డువా వేయించాలని ప్రయత్నించడం, ఆ నాయకుడు వారిని మందలి ంచడం చర్చనీయాంశంగా మారింది. పెద్దవడుగూరు మండలంలో తమ పార్టీ నుంచి ఒక్క కార్యకర్తను కూడా వలసపోకుండా చేయడంలో పెద్దవడుగూరు వైకాపా నాయకులు పైచేయి సాధించారు. దాన్ని అధిగమించడానికి యాడికి మండ లంలో ఓ ప్రధాన పార్టీ తమ ప్రచారంలో భాగంగా చేరికలకు తెరతీసి తమ పార్టీ వారికే కండువాలు కప్పి బలాన్ని పెంచుకుంటున్నట్లు చూపించే ప్రయత్నం చేసి అభాసుపాలైంది. అలాంటి చేరికలకు విరుగుడుగా గత మూడు దశలుగా యాడికి మండల వైకాపా నాయకులు చేరికలంటే ఇవీ అనేలా మార్పులు చేసి చూపిస్తున్నారు. దైవాలమడుగులో వైకాపాకు ఓట ర్లున్నా వేయించే నాయకులు లేనిలోటు కనిపించేది. ఆలోటు పూడ్చు కునేలా పావులు కదిపి జేసీడీఆర్‌కు నమ్మిన బంటుగా ఉన్న ఆ గ్రామ మాజీ డీలరు బయపరెడ్డి కుమారుడు మోపిరెడ్డితో పాటు వారి బంధువర్గం వైకాపా తీర్థం పుచ్చుకునేలా చేయడంలో మండల స్థాయి వైకాపా నాయకులు సఫలమ య్యారు. తెదేపా మద్దతుదారునికి పంచాయతీ పట్టం కట్టపెట్టడంతో పాటు ఆ పార్టీకి మంచి పట్టున్న చందనలో రెండు సామాజిక వర్గాలకు చెం దిన తెదేపా అనుచరులు, సానుభూతి పరులను తమ పార్టీవైపు తిప్పుకోవడం లోనూ స్థానిక వైకాపా నాయకులు సఫలీకృతులయ్యారు. ఇద్దరు వైకాపా నాయకులకు మంచి పట్టున్న పిన్నేపల్లి నుంచి తటస్థంగా ఉన్న పలువురు యువకులు, కొందరు తెదేపా మద్దతు దారులు సోమవారం వైకాపాలో చేరడం..ఆ పార్టీలోకి చేరికలు పెరిగా యనడానికి నిదర్శనం. వైకాపాలో చేరుతున్న వారు ఎమ్మెల్యే ఎక్కడుంటే అక్కడికి వెళ్లి కండువాలు కండువాలు కప్పుకుంటుండటం విశేషం.

# అక్కచెల్లెమ్మలకు అండగా ఉంటాం - ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి



మహిళలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే వైవిఆర్



మెగా చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్యే

గుంతకల్లు టౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు అండగా వుంటామని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నాల్గవ విడత వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక మార్కెట్‌రోడ్డు సమీపంలో బహిరంగసభ ఏర్పాటు చేసి మెగా చెక్కును మహిళలకు అందచేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వైవిఆర్‌తో పాటు ముఖ్యఅతి థిగా పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 ఎన్నికల వాగ్దానంలో భాగ ంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పొదుపు సంఘాల మహిళలకు ఎంత అప్పు వున్నా నాలుగు విడతల్లో మాఫీ చేస్తానని హామి ఇవ్వడం జరిగిం దన్నారు. ఇచ్చిన హామీని నెరవేరుస్తూ దాదాపు 70 లక్షలకుపైగా మహిళలకు లబ్ధి చేకూరేలా రుణాలు మాఫీ చేసి ఇచ్చిన మాటను నిలబెట్టు కున్న ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గత టిడిపి హయాంలో పొదుపు సం ఘాలు నిర్వీర్యమైతే వైఎస్ఆర్ సిపి అధికారం చేపట్టాక జీవం పోసుకు న్నా యన్నారు. ఎన్నికల సమయం కావునా పలువురు రకరకాల హామీలతో మభ్యపెట్టి మాయ చేసేందుకు సిద్ధమవుతున్నారని అలాంటి వారి పట్ల అప్ర మత్తంగా వుండాలని వారు కోరారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశా రు. ఎన్నడూ లేని విధంగా ప్రతి పథకా న్ని మహిళలకు చేరవేస్తున్నారని వైఎస్ఆర్ ఆసరాతో పాటు అమ్మఒడి, చే యూత, తదితర పథకాలు అంది స్తున్నామన్నారు. అనంతరం వారు 9.37 కోట్ల రూపాయల మెగా చెక్కును మహిళా సమైక్య సంఘం సభ్యులకు అం దచేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని ఉద్దేశించి మహిళలు పాడిన పాట ఆకట్టుకుంది. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌ఛైర్‌పర్సన్ భవాని, వైస్‌ఛైర్ పర్సన్ మైమూన్, మున్సిపల్ కమీషనర్ వెంకటరమణయ్య, మాజీ మున్సి పల్‌ఛైర్మ న్ రామలింగప్ప, వైసిపి కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు ఆధునిక వైద్యసేవలు - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయి జిల్లా (వైద్యం), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రుల యందు పేద ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందాలనే లక్ష్యంతో పని చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్ట ర్‌పి .అరుణ్‌బాబు వైద్యాధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక కలెక్టరే ట్‌లోని మినీకాన్ఫరెన్స్ హాలు నందు హిందూపురం ప్రభుత్వ ఆసు పత్రి అ భివృద్ధి కమిటీ జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూపురంఆసుపత్రి సూపరింటెండె ంట్ రోహిల్ కుమార్, డిసిహెచ్ఓ తిపేంద్రనాయక్, లక్ష్మికాంతరెడ్డి, గంగి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆసుపత్రులలో ఆధునిక సదుపాయాలు కల్పించి, వైద్య సిబ్బంది నియామ కం, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తదితర కార్యక్రమాలు అమలు చేస్తోందని, వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, డాక్టర్ వారి సేవలు ప్రజలకు ఎంతో ముఖ్యమన్నారు. ఆక్సిజన్ లైసెన్స్, ఆసుపత్రి జనరేటర్, బ్రేకర్స్ పెద్దవి రిపై ర్ చేయడానికి, ఆసుపత్రి నందు దుప్పట్లు మార్చడానికి, శానిటే షన్ వర్క్స్, డిసిహెచ్, ఆంధ్రప్రదేశ్ మె డికల్ విధాన్ పరిషత్ అధికారుల తో ఎన్‌జిఓల సహకారంతో ఆసు పత్రికి అవసరమైన పరికారాలు కొ నుగోలు చేయడానికి కమిటీ ఆమో దంతో కార్యక్రమాలు చేపట్టాలని జి ల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులను మంచి వాతావరణంలో పరి శుభ్రంగా ఉంచాలని సూచించారు. అక్టోబర్ 5వ తేదిన గతంలో జరిగిన స మావేశంలో ఆర్థోపెడిక్ రోగులకు రూ.2 లక్షలు విలువ చేసే డ్రిల్లింగ్ మి షన్ కొనుగోలు చేసి అందజేసేందుకు కలెక్టర్ ఆమోదంతో కార్యక్రమం చేపట్టడం జరిగిందని లక్ష్మికాంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ డి ఎంహెచ్ఓ సెల్వియాంటోని, హిందూపురం ఆసుపత్రి హెడ్ నర్స్ సోదామునీష్ పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇంటి స్థలం ఇప్పిస్తాం - మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



మంత్రిపెద్దిరెడ్డిని కలిసిన జర్నలిస్టులు

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం ఇప్పిస్తామని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భరోసా ఇచ్చారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన మ ంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని నగరంలోని ఆర్ అండ్‌బి అతిథి గృహంలో సీనియర్ జర్నలిస్టులు మంగళశారం కలిశారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మో హన్‌రె డ్డి జర్నలిస్టులు అందిస్తున్న 3 సెంట్ల ఇంటి స్థలం మంజూరులో నిబంధనల వల్ల అనేక మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు దక్కని పరిస్థితి ఏర్పడిందని మంత్రి దృష్టికి వారు తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి జిల్లా కలెక్టర్‌కు స్వయంగా ఫోన్ చేసి జిల్లాలో అక్రిడేషన్ కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీంతో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలి యజేశారు. మంత్రిని కలిసిన వారిలో సాక్షి శివారెడ్డి, ఎన్ టివి శ్రీనివాసులు, టివి9 నరే ష్, వార్త వెంకట రెడ్డి, వైఎస్ ఆర్ టివి సాయినాథ్, కెమెరా మెన్‌లు సుదర్శన్‌రెడ్డి, మురళీ తదితరులు పాల్గొన్నారు.

# కార్యక్రమానికి పిలిచి అవమానిస్తారా

## - ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటో కాల్ పాటించరా - మెట్టు నియోజకవర్గ సమన్వయకర్త మాత్రమే
## - ప్రోటో కాల్ లేని వ్యక్తి ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎలా పాల్గొంటారు - ఎమ్మెల్యే కాపు ఆగ్రహం



సభలో మాట్లాడుతుండగా కరెంటు తీ యడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే

రాయదుర్గం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని కణేకల్లు పట్టణంలో మంగళవారం వైయస్ఆర్ ఆసరా 4వ విడత కార్యక్రమం నిర్వహిం చారని, ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేగా నేను ముఖ్యఅతిథిగా వెళ్లానని, కార్యక్రమంలో నేను మాట్లాడుతుండగా ఒక్క సారిగా కరెంటు తీయడం ఏమిటని, నన్ను ఈ కార్యక్రమానికి పిలిచి అవమా నించడం కాదా అని ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఆహ్రగం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన కణేకల్లులో విలేకర్లతో మాట్లాడుతూ నియోజక వర్గంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అతని పదవి పూర్తిఅయ్యేసరికి నియోజక వర్గంలలో ఏమి అభివృద్ధి చేసిపోతారో అన్నది నిజమని, కణేకల్లు మండలం లో తాను ఎమ్మెల్యేగా ఉండి వివిధ అభివృద్ధి పనులను మంజూరు చేయించి టెంటర్లు కూడా పూర్తి చేశామన్నారు. ఐదు సంవత్సరాల పాటు ఎమ్మెల్యేగా ఏమి అభివృద్ధి చేశామో చెప్పుకోవడానికి నియోజకవర్గ ప్రజలకు ఉంటు ందన్నారు. అసరా కార్యక్రమంలో నేను మాట్లాడుతుండగా కరెంటును ఆఫ్ చేయడం, మెట్టు గోవిందరెడ్డి నియోజకవర్గ అభ్యర్థి అనే సోషియల్ మీడి యాలో నీన్న రామ చంద్రారెడ్డి కణేకల్లుకు వస్తే తరిమి తరిమి కొడతామని పోస్టులు పెట్టారన్నారు. దీనికి సబంధించిన ఆదారాలు కూడా నా దగ్గర ఉన్నాయని, ఈ ఆదారాలను ఎస్పీకి కూడా పంపడం జరిగిం దన్నారు. సోషియల్ మీడియా ఎవరి పేరుమీద ఉంటుందో వారిదే బాధ్య తఅని దీనిని గమనించాలన్నారు. కాపు రామచంద్రారెడ్డి పేరు ఉన్న గ్రూపులను, ప్రవీణ్‌రె డ్డి పేరు ఉన్నగ్రూపులను, మెట్టు గోవిందరెడ్డి పేరు ఉన్న గ్రూ పులను వారే నడుపుతున్నారన్నారు. వీటన్నింటి లోను మమ్ములను రిమూ చేశారని, రామచంద్రారెడ్డిని తరమి తరిమి కొట్టాలని పోస్టులు పెట్టారని, అందుకు ఏ విధంగా తరిమి తరిమి కొడుతారో చూద్దామని నేను ఈ కార్యక్రమానికి రావ డం జరిగిందన్నారు. నేను మాట్లాడేటప్పుడు కరెంటును తొలగించడమేమి టని, మాట్లాడేటప్పుడు అరవడం ఏమిటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రామచంద్రారెడ్డి గత 15సంవత్సరాలుగా రాయదుర్గం నియో జకవర్గంలోనే ఉన్నాడని, రామచంద్రారెడ్డి జై నేవారు లేరనుకున్నారా అని, నేను పిలిస్తే రారనుకున్నారా అన్నారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ కార్యక్ర మమని, కార్యక్ర మంలో నాలు గు, ఐదు మంది ని పెట్టుకొని ఇలాంటివి చేయ డం మచింది కాదన్నారు. రామ చంద్రారెడ్డిని ఎత్తిపొడవ డం, రామచం ద్రారెడ్డిని చపడం, పొడవడం వంటి మాటల వల్ల మెట్టు గోవిం దరెడ్డి ఎమ్మెల్యేగా గెలవ లేదని ఆయన పేర్కొన్నారు. గతంలో పాటిల్ వేణుగో పాల్‌రెడ్డికి టికెట్టు ఇచ్చిన ప్పుడు నేను స్వయంగా వారి ఇంటికి వెళ్లి ఆయన సహకారంతో పోటీ చేయ డానికి సిద్దమైయానన్నారు. ఎన్నికల్లో గెలవడానికి ఏవిధంగా ఉండాలో మెట్టుకు అర్థం కావడం లేదని, ఉదయాన్నే సోషియల్ మీడియా లో ఏమి పెట్టినా నాపై అంటకడుతున్నారన్నారు. మెట్టు గోవిందరెడ్డి ఎలాంటి తప్పు డు పనులు చేసినా అలాంటివి నీకే అంటుకుంటాయని, ఎన్నికల్లో గెలవాలనుకున్న వ్యక్తివి జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన మెట్టుకు సలహా ఇచ్చారు. మును ముందు నా వద్దకు వచ్చే అవకాశం గానీ, అవసరం గానీ రావచ్చని, నన్ను తిట్టడానికి, నాపై వ్యతిరేకించడానికి ఉపయగించకూడదని, రామచంద్రారెడ్డి ఎప్పటికి స్థానికంగానే ఉంటాడని దీనిని గుర్తుంచుకో వాల న్నారు. గత 15సంవత్సరాలు ఏవిధంగా ఉన్నామో ఈ రెండు నెలల పాటు అలాగే ఉండాలని ఆయన సూచించారు. కావున ఎవరిని గానీ విమర్శించకూ డదని, సోషియల్ మీడియాలో పోస్టులు పెట్టి నాపై వృద్దడం వంటివి చేకూ డదని, ఇలాంటి వాటికి పాల్పడవద్దని ఆయన తెలిపారు. ప్రభుత్వ కార్యక్ర మాల్లో ప్రోటో కాల్ లేని ఏపిఐఐసి మాజీ ఛైర్మెన్‌గా ఉన్న మెట్టు గోవిందరె డ్డికి ప్రోటోకాల్ ఉందా అని? ఇలాంటి కార్యక్రమాల్లో ఆయన ఎలా పాల్గొం టారని ఆయన ప్రశ్నించారు. ఇలాంటివి ఉన్నతాధికారులు గమనించాలన్నారు.

# రాప్తాడు సిద్ధం సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఎమ్మెల్యే





ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి, ఎమ్మెల్యేలు

రాప్తాడు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 18న రాప్తాడులో నిర్వహి ంచే సిద్ధం బహిరంగ సభ ఏర్పాట్లను జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచ ంద్రారెడ్డి, సిఎం ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ రఘురాం, ఎమ్మెల్యేలు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, శంకర్ నారాయణ, వై.వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రి నర్సేగౌడ్, జిల్లా పరిషత్ ఛైర్మన్ బో య గిరిజమ్మ, వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, ఇతర ప్రజా ప్రతినిధులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా వ్యాప్తగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి సిద్ధం సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్

ధర్మవరం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మండలంలోని పోలింగ్ కేంద్రా లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, మంగళ వారం మండల కేంద్రమైన బత్తలపల్లి లోని బాలికల, బాలుర ఉన్నత పాఠశాలల్లోని పోలింగ్ కేంద్రా లను ఆయన పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాలను స్వయ ంగా ఆయన పరిశీలించారు. బాలి కల ఉన్నత పాఠశాలలో పెచ్చులు ఊడిపడు తుండడంతో వాటిని పరిశీలిం చాలని తహశీ ల్దార్ శివశంకర్‌ను ఆదేశించారు. ఇలా ఉంటే ఎలా ఉంటూ ప్రశ్నించారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలు సిద్దంగా ఉన్నట్లు ప్రకటిం చారు. ఇంకా ఎక్కడైనా పోలింగ్ కేంద్రాల్లో ఏదైనా సమస్యలు ఉంటే రాజకీ య పార్టీల నాయకులు వాటికి సంబంధించిన వివరాలను డిఈకు దృష్టికి తీసుకు రావాలని సూచించారు. అంతకు మందు దంపెట్ల గ్రామం వద్ద ఇసుకను పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివశంకర్ నాయక్, ఎస్ఐ శ్రీనివాసులు, వీఆర్‌ఓలు రాణా ప్రతాప్, భరద్వాజ్వాయి, విఆర్ ఏలు, బివెలకులు, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేపట్టండి

## - అధికారులను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్
## - ఉరవకొండలో స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబూషన్ సెంటర్ల తనిఖీ



స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న జేసీ కేతన్‌గార్గ్



డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌వద్ద అధికా రులకు సూచనలిస్తున్న జేసీ

ఉరవకొండ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలకు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయా లని జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ సంబంధిత అధికారులను ఆదేశిం చారు. మంగళవారం మధ్యాన్నం ఆయన నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొ ండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారు లతో ఎన్నికల ముందస్తు ఏర్పాట్లపై చర్చించి తగిన సూచనలు చేశారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాల నా న్నరు. అనంతరం ఆయన స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో నియోజ కవర్గ ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికలకు సంబంధించి చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈఆర్వో శిరీష, గుంతకల్లు డీఎస్పీ శివభాస్క ర్‌రెడ్డి, తహశీ ల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ అమృత్‌రాజ్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ మునీంద్ర, ఆర్‌అండ్‌బీ ఏఈ కావ్య తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు కొండంత అండగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ... వైసిపి సమన్వయకర్త మెట్టు



మాట్లాడుతున్న మెట్టు గోవిందరెడ్డి

కణేకల్లు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

కణేకల్లు మండలంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలోని వైయస్ఆర్ ఆసరా పథకం ద్వారా డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు చెక్కులు పంపిణీ చే యడం జరిగింది. కొండంత అండ ప్రతి ఇంటిలో పండుగ వాతావరణం అని మాజీ ఏపిఐఐసి ఛైర్మెన్, నియోజ కవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. ప్రజా ప్రతినిధులతో చెక్కులను అట్టహాసంగా పంపిణీ చేశారు. వైయస్ఆర్ ఆసరా 4వ విడత సంబరాల్లో భాగంగా నేడఉ రాయదుర్గం నియోజకవర్గంలో కణేకల్లు మండ లంలో ఆర్టీసి బస్టాండ్ ఆవరణంలో జరిగిన నాలుగో విడత వైయస్ఆర్ ఆసరా కార్యక్రమంలో పాల్గొని, కణేకల్లు మండలంలోని మొత్తం 926 మహి ళలకు పొదుపు సంఘాలకు రూ.5.77కోట్లు మంజేరైందన్నారు. వైయస్ఆర్ ఆసరా చెక్కులను పొదుపు సం ఘాల అక్కచెల్లెమ్మళ్లకు అందజే సిన మాజీ ఏపిఐఐసి ఛైర్మెన్, రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, రాయదుర్గం శాసన సభ్యులు కాపు రామచంద్రారెడ్డి, ఏడిసిసి బ్యాంకు ఛైర్మెన్ పామిడి లిఖిత, పామిడి వీరాంజినేయులు. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో అక్కా చెల్లెమ్మలు సీఎం వైయస్ జగ న్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాబిషేకం చేవారు. ఈ కార్యక్ర మంలో మాజీ మున్సిపల్ ఛైర్మెన్ గౌని ఉపేంద్రరెడ్డి, ఏడిసి బ్యాంకు ఛైర్మెన్ లిఖిత, పామిడి వీరాంజినేయులు, కణేకల్లు పట్టణ కన్వీనర్ కేవవరె డ్డి, కణేకల్లు మండల కన్వీనర్ చిక్కన్న, జడ్పిటిసి దాసరి పద్మావతి, యర్ర గుంట కేశవరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మెన్ ఉషారాణి, గంగాధర్, హను మంతరావు, ఎంపిపిలు, సర్పంచులు, మహిళా సంఘాలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గం స్థానానికి టిడిపి అభ్యర్థిగా సురేంద్రబాబు పేరు ఖరారు..?

( మొదటి పేజీ తరువాయి ) నియోజకవర్గంలో టిడిపిలో ఇద్దరు నేతల మధ్య గ్రూపు రాజకీయాలు తీవ్ర స్థాయిలో ఉండడం, ఒకరికి టికెట్ ఇస్తే మరొకరు ఓడకొడతారని, ఇందులో భాగంగా కొత్త వ్యక్తి అయిన ఎస్ఆర్ ఇన్‌ఫ్రా అధినేత అలిమినేని సురేంద్ర బాబును బరిలో దింపితే విజయ అవకాశాలు మెరుగ్గా ఉంటాయని సర్వేల్లో నివేదికలు వచ్చినట్లు తెలియవచ్చింది. ఇదే సమయంలో 2014లో అనంతపురం అర్బన్ టికెట్టు, 2019లో కళ్యాణదుర్గం టిడిపి టికెట్టు అలిమినేని సురేంద్రబాబుకు టిడిపి పార్టీ అధిష్టాన వర్గం ఖరారు చేసింది. అయితే ఆ రెండు సందర్భా ల్లోనూ బి ఫారములు ఇచ్చే సమ యంలో కొన్ని కారణాల వల్ల సురేంద్రబాబు కాకుండా ఇతరుల ను ఎన్నికల బరిలోకి దింపినా అసంతృప్తికి గురై పార్టీకి వ్యతిరేకంగా పని చేయలేదని అభిప్రా యం కూడా పార్టీ అధిష్టాన వర్గం వద్ద ఉన్నట్లు సమాచారం. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రహదారులు, సాగునీటి ప్రాజెక్టులు నిర్మాణాలు సురేంద్రబాబు నేతృత్వంలోని ఎస్సార్ ఇన్‌ఫ్రా డెవలపర్స్‌కు ప్రజల్లో మంచి పేరు ఉందని, దీనికి పార్టీ బలం తోడైతే టిడిపి గెలుపు ఖాతాలో కళ్యాణదుర్గం ఉ ంటుందని టిడిపి అధఇష్టానం ఓ నిర్ణయానికి వచ్చిన ట్లు, ఆ మేరకు సురేంద్రబాబుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అందులో భాగంగా కళ్యాణదుర్గం టికెట్ ఆశిస్తు న్న ఇద్దరు ముఖ్య నాయకులకు కూడా పార్టీ అధిష్టానం నుంచి ముఖ్యులు ఫోన్ చేసి టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత మీకు తగిన ప్రాధాన్యత ఇస్తామని, మీరు పార్టీకి చేసిన సేవలు అధినేతకు తెలుసు అని, ఎన్నికల్లో మీ వంతు గట్టిగా పని చేసి సురేంద్రబాబును గెలిపించుకోవాలని చెప్పినట్లు తెలియవచ్చింది. ఇదిలా ఉండగా కళ్యాణదుర్గం కేంద్రంగా నివాసము ఉండి ఆ నియో జకవర్గ ప్రజలతో నిత్యం అందుబాటులో ఉండాలని ఆలోచనతో కళ్యాణదుర్గం పట్నానికి సమీపంలో శెట్టూరు రోడ్డులో సురేంద్రబాబు ఇంటి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దాదాపు రెండున్నరర ఎకరాల్లో ఇంటి నిర్మాణం చేపట్టేందుకు వీలుగా ఈ నెల 14వ తేది భూమి పూజ చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఎన్నికలు ముంచుకొచ్చిన సమయంలో సురేంద్రబాబు మద్దతుదారులు కళ్యాణదుర్గం ప్రాంతంలో వివిధ కార్యక్రమాలు చేపట్టడం కళ్యాణదుర్గం ప్రాంతంలో ఎన్నికల వేడి పుట్టిస్తోంది.

# ఎన్నికల మేనిఫెస్టో విడుదల

( మొదటి పేజీ తరువాయి ) తేటతెల్లమవుతుంది అన్నారు. మంగళవారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సీఎం టూర్ కోఆర్డినేటర్ తలసిల రఘురాం, జిల్లా ఎమ్మెల్యేలు, ఇతర వైసీపీ నేతలతో కలిసి రాప్తాడు వద్ద ఆటోనగర్ ప్రాంతంలో సిద్ధం సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. రాయలసీమ జి ల్లాల సిద్ధం సభ ఈ నెల 18న రాప్తాడులో నిర్వహిస్తాం. ఏర్పా ట్లు దాదాపుగా పూర్తి అయ్యాయి. భారీగా పార్టీ క్యాడర్, నాయ కులు ఈ కార్యక్రమంకు హాజ రవుతారు. ఎమ్మెల్యేలు, సమన్వ యకర్తలు, ఎంపిలు ఈ సభను విజయవంతం చేయా లని కోరుతున్నాను అని మంత్రి వెల్లడిం చారు. సీఎం వైఎస్. జగన్ పట్టుదలతో రాష్ట్ర అవసరాల మేరకు పని చేస్తున్నారు. రాజశే ఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎంత నీరు నిలబెట్టారో, సీఎం వైఎస్ జగన్ దానికి రెట్టింపు నిలబెట్టారు. టిడిపి ఏమి చేసింది అని చెప్పుకునే పరిస్థితిలో కూడా లేదు. షర్మిల టిడిపి అజెండాలో భాగంగా పని చేస్తున్నారు అని మంత్రి ఆరోపిం చారు. అందరూ ఏకం అవుతారని మొదటి నుంచి చెప్తున్నాం. సీఎం వైఎస్.జగన్ ఎప్పుడూ సింగిల్ గానే వస్తారు. టిడిపి నమోదు చేసిన దొంగ ఓట్ల వల్ల గతంలో మేము కొన్ని సీట్లు ఓడిపోయాం.. మేము ఎలాంటి ఓటర్ నమో దు లు చేయలేదు. అధికారులను బ్లాక్‌మెయిల్ చేసే లక్షణం టిడిపి అధినేత చంద్ర బాబుది అని ఆయన ఆరోపించారు. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేలు అనంత వెంకట రామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, శంకర్‌నారాయణ, గుంతకల్లు వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, జడ్పి ఛైర్మన్ బోయ గిరిజమ్మ, అనంత పురం మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.